# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరేందుకు నిరంతరం శ్రమించాలి

-కొడిమ్యాల మండలం నాచుపెల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

3 పేజీలో...

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 08-03-2026 పేజీలు : 16

## విజన్ ఆంధ్ర కథనానికి స్పందన

- అధికారుల నిర్లక్ష్యం..
- విరిగిన క్రీడా ప్రాంగణం బోర్డ్ అనే కథనానికి స్పందించిన అధికారులు



మర్పల్లి మార్చ్ 07 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని కొత్లపూర్ క్రీడా ప్రాంగణం శిథిలావస్థలో ఉందని "అధికారుల నిర్లక్ష్యం.. విరిగిన క్రీడా ప్రాంగణం బోర్డ్" అనే శీర్షికతో విజన్ ఆంధ్ర దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం క్రీడా ప్రాంగణం వద్ద విరిగిపోయిన బోర్డు ను మరమ్మతుల నిమిత్తం మర్పల్లికి ట్రాక్టర్ లో తరలించి వెల్డింగ్ చేయించారు. అలాగే ప్రాంగణంలో పెరిగిన ముళ్లపొదలను తొలగించి నిప్పు పెట్టి శుభ్రం చేశారు. ఇంకా అవసరమైన మరమ్మతులు కూడా త్వరలో చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు.

## హైదరాబాద్ JNTU లో "స్టాండ్ విత్ హర్" కార్యక్రమం



మహిళా భద్రత, పురుషుల బాధ్యత అనే లక్ష్యంతో తెలంగాణ మహిళ భద్రత విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. హాజరైన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి, ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీపీ చారు సిన్హా, డైరెక్టర్ం+జూదీ శిఖాగోయల్, సినీ నటుడు సాయి దుర్గా తేజ్, పోలీస్ ఉన్నతాధికారులు.
హైదరాబాద్ జీచీుఖ లో "స్టాండ్ విత్ హర్" బ్రోచర్ ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.
కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు...

15 పేజీలో...

## ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి..

6 పేజీలో...

## ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

8 పేజీలో...

## ఇసుక అక్రమ రవాణా నిరోధానికి సాలూర వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు...



→జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన టీ.జి.ఎం.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా

5 పేజీలో...

## సమస్యలతో సతమతమవుతున్న గ్రామం

పారిశుద్ధ్యం కరువు
- పంచాయతీ కార్యదర్శి పై ప్రజల తీవ్ర అసంతృప్తి




2 పేజీలో...

## అధిక ధరలకు యూరియా విక్రయాలు... పట్టించుకోని అధికారులు

- → ప్రభుత్వం నిర్ణయించిన ధరకు బదులుగా అధిక ధరలు
- → వ్యవసాయ అధికారులను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు
- → యూరియా కొరతను ఆసరాగా చేసుకుని వ్యాపారుల లాభార్జన
- → ప్రశ్నించిన రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దుకాణదారులు



14 పేజీలో...



## ఘనంగా వేంకటేశ్వర స్వామి వార కళ్యాణం

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 07, (విజన్ ఆంధ్ర) : చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వార కళ్యాణం శనివారం వేద మంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అంతరం అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. వివిధ గ్రామాలు, పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాల స్వీకరించారు. ఈకార్యక్రమంలో దేవస్థాన ఈవో లక్ష్మి ప్రసన్న, సిబ్బంది మోహన్,న వీరన్న, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు పిల్లలు ఫైలు పంపిణీ చేసిన కూనిపూర్ రాజు రెడ్డి

**పదో తరగతి పరీక్షలు రాసేందుకు వెళుతున్న విద్యార్థులకు తన వంతు సహాయం చేసిన పిసిసి డెలిగేట్ డాక్టర్ .కునిపూర్ రాజిరెడ్డి.....**

బాన్సువాడ మార్చి 7 (విజన్ ఆంధ్ర). 10వ తరగతి పరీక్షలకు వెళు _న్న విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు ఫైలు శనివారం పంపిణీ చేసిన పీసీసీ డెలిగేట్ డాక్టర్. కూనీపూర్ రాజిరెడ్డి. బాన్సువాడ నియోజకవర్గం లోని వర్ని మండలం జాకోర జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల కు ఫైళ్లు, ఫ్యాడ్లు, పెన్ను లు పంపిణీ చేసిన పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి మాట్లాడుతూ. నేను కూడా ఈ పాఠశాలలోనే చదువుకోవడం జరిగిందని, ఈ మధ్యనే గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ పట్టా పొందానని, తన వంతు గా తాను చదువుకున్న పాఠశాల విద్యార్థుల కు సహాయం చేయాలనే ఉద్దేశం తో త్వరలో పరీక్షలు రాసే పదవ తరగతి 17 మంది విద్యార్థుల కు సర్టిఫికెట్ ఫైళ్లు, ప్యాడ్ లు, పెన్నులు ఇవ్వడం జరిగింది. కష్టపడితే సాధ్యం కానిది లేదని ప్రభుత్వ పాఠశాల లో చదువుకున్న వాళ్ళు చాలా మంది ఉన్నత ఉ ద్యోగాల్లో ఉన్నారని ఇక్కడ చదివే విద్యార్థులు మంచిగా చదువుకొని ఈ పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరడమైనది. ప్రధానో పాధ్యాయులు ఆలిం మాట్లాడుతూ. మన పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ రాజారెడ్డి ఉన్నత చదువులు చదివి ఈ సహాయం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థి డా:రాజారెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, మాజీ ఎంపీటీసీ కళాల్ గిరి, కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నియమారి రఘు, శివకుమార్, అవేజ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

**పిసిసి డెలిగేట్ డాక్టర్ కొలిపిరాజు రెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు.**

పదవ తరగతి పరీక్షలు రాసేందుకు వెళ్తున్న విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో తాను విద్యను అభ్యసించిన పాఠశాల విద్యార్థులకు తనకు తోచిన విధంగా సహాయం చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ డాక్టర్ . కూనిపూర్ రాజిరెడ్డి విద్యార్థులకు ఉడుత సాయం చేయడం జరిగింది. దీంతో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజిరెడ్డిని శాలువతో సన్మానించి సత్కరించారు.



## జోర్దార్ గ సాగిన దూప్ సింగ్ మహారాజ్ వార్షికోత్సవం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్ సి) మార్చ్ 07 : నిజామాబాదు జిల్లాలో అజ్మీర ప్రస్థానంలో దూప్ సింగ్ మహారాజ్ అంటే సోర్యంతో పాటు పులి ముందు నిలపడి దైర్యంతో మరో పులిగ దూప్ సింగ్ మహారాజే అని చెప్పడానికి మాటలు చాలవు. జిల్లాలో బంజారా అజ్మీర వారికి దూప్ సింగ్ మహారాజ్ ఆరాధ్య దైవం అనే చెప్ప వచ్చు.

**పూర్వ చరిత్ర**

దూప్ సింగ్ మహారాజ్ జననం1876 సంవత్సరం లోమరణం: 6-3-1906వ సంవత్సరంలో మరణించారు. దూప్‌సింగ్ నాయక్ మోతిబాయి గార్ల సంతానం ఒక్కరే కూతురు, ఆమె పేరు సివి బాయి, వృత్తి రీత్యా అదిలాబాద్ జిల్లాల వైపు ఎడ్ల బండి ద్వారా ఆయన ప్రయాణం సాగిందని వారసులు చెప్పు కుంటారు. పూర్వం వృత్తి రీత్యా మట్టి కుండలు ఉప్పు వ్యాపారం మే ఆయన యొక్క జీవన విధానం.ఇలా కొన్నేలుగా సాగింద ని ఒక సారి గన్య తాండ నుండి ఆదిలాబాద్ వెల్లి తిరుగు ప్రయాణం చేసే క్రమంలో జక్రాన్ పల్లి మండలం లోని ఆర్గుల్ గ్రామం వద్ద తుది శ్వాస విడిచి పరివర్తనం చెందారు.ఈ విషయం గురించి గన్య తాండ కు చెందిన ఓ పూజారికి స్వప్నం లో తాను పరప దించానని చేప్పడంతో గన్య తాండ గ్రామస్తు అర్గుల్ నుండి పార్థవ దేహాన్ని తీసుకు వచ్చి సికింద్రాపూర్ గ్రామ శివారులో ఉన్న 7వ బెటాలియన్ ఫైరింగ్ రేంజ్ ప్రక్కన కాశ్మీర్ నుండి కన్యాకుమారి జాతీయ రహదారి నెంబర్ 44 వద్ద అతనిని ఖననం చేసి సమాధిని నిర్మించారు. దూప్ సింగ్ మహారాజ్ వారసులతో పాటు గన్య తాండ గ్రామస్తులతో



పాటు చుట్టూ ప్రక్కల గ్రామస్తులు తమ తమ వ్యాపారానికి వెల్లె ముందు అయన సమాధికి మొక్కి వెళ్తే వ్యాపా రంలో లాభాలు వచ్చేవని అప్పటినుండి చుట్టుప్రక్కల గ్రామాలవారు అతని మహిమ లను తెలుసు కొని అతనిని పూజించడం ప్రారంభించారు అప్పటినుండి భక్తులందరూ నిజామాబాద్ జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల వారు సాంప్రదాయ ప్రకారంగా దూప్ సింగ్ మహారాజ్ మందిరం వద్ద మేకలను బలిచ్చి భక్తుల కోరికల ను తీర్చుకొని వంటలు వండి మరియు నైవేద్యంగా "సలోయి" చేసి సమర్పించే వారు.ఈ మంది రాన్ని భక్తులు శనివారం తప్పించి మిగతా అన్ని వారాలు ఈ ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.ఇలా ప్రతి సంవత్సరశీ మార్చ్ 6 తేదీన వార్షికోత్సవాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఇదీ 120 వ వార్షికోత్సవశీ అని గన్య తాండ కు చెందిన చెందర్ తెలియ జేశారు.

## బొద్దుతండాలో ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో పరిశీలన

### ..రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన (ఎంపీడీవో)

### ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 07 : టేకులపల్లి మండలంలోని బొద్దుతండా గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కుమారి బైరు మల్లేశ్వరి శుక్రవారం పరిశీలించారు.ఈ పనిలో ప్రస్తుతం 87 మంది వేతనదారులు పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన ఎంపీడీవో, ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న ఫేస్ ఆథెంటికేషన్ యాప్ వినియోగంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కూలీలు ప్రతిరోజూ పనిస్థలానికి తాగునీరు, భోజనం తీసుకుని వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన రోజువారీ పని విలువ రూ.307 మేర పనిని పూర్తి చేయాలని సూచించారు.

అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల కోసం మేకల పెంపకానికి కొత్తగా షెడ్లు మంజూరు చేయనున్నట్లు కార్మికులకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల



పని పూర్తి చేసుకునేలా ముందుకు రావాలని కోరారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి మరుగుదొడ్లు, ఇతర వసతులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు అదనపు కార్యక్రమ అధికారి కాళంగి శ్రీనివాస్, క్షేత్ర సహాయకులు దరావత్ తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో సతమతమవుతున్న గ్రామం

### పారిశుద్ధ్యం కరువు -- పంచాయతీ కార్యదర్శి పై ప్రజల తీవ్ర అసంతృప్తి

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 07 : టేకులపల్లి మండలం సులానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్యం సరిగా లేకపోవడం, చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం, కాలువలు శుభ్రం చేయకపోవడం వంటి కారణాలతో గ్రామంలో అస్వచ్ఛత పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపో వడంతో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని గ్రామస్థులు మండిపడుతున్నారు.

గ్రామంలోని అనేక వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. దీంతో అనారోగ్య సమస్యలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త సేకరణ వాహనం సక్రమంగా గ్రామంలో తిరగకపోవడంతో ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో గ్రామంలోని పలు ప్రాంతాలు చెత్త కుప్పలుగా మారిపోయాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శిస్తున్నారు.

**-తాగునీటి సమస్య....**



ఇదే కాకుండా గ్రామంలో తాగునీటి సరఫరా కూడా సరిగా లేకపోవడం ప్రజల ను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. కొన్నిచోట్ల రోజులు గడిచినా తాగునీరు అందక ప్రజలు దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం దగ్గరపడుతున్న సమయంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని గ్రామస్థులు చెబుతున్నారు.

గ్రామంలోని పలు దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చీకటిలో ప్రయాణించడం కష్టంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. అలాగే కొన్నిచోట్ల రోడ్లు దెబ్బతినడంతో రాకపోకలు కూడా సౌకర్యంగా లేకపోయాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ సమస్యలన్నింటినీ పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోలేదని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శి సమస్యలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పారిశుద్ధ్య పనులు చేపట్టి చెత్తను తొలగించాలని, కాలువలను శుభ్రం చేయాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరేందుకు నిరంతరం శ్రమించాలి

**-కొడిమ్యాల మండలం నాచుపెల్లి జడ్‌పిహెచ్ఎస పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



శనివారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారాన్ని పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు తదితర అంశాలను సమీక్షించారు. స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు మరియు ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.అనంతరం పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ, పదో తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తీసుకుంటున్న ప్రణాళికలపై అక్కడి స్పెషల్ ఆఫీసర్లు మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక తరగతులు, రివిజన్ ప్లాన్, మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు.

విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న అన్ని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠ్యంశాల్లోని పలు ప్రశ్నలు అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుని ప్రోత్సహించారు. చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, మీ పాఠశాలకు జిల్లాకు మరియు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం, వసతి సదుపాయాలపై నేరుగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, డిపిఓ మదన్ మోహన్, ఎంపిడిఓ స్వరూప రాణి, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం - ఎమ్మెల్యే కోరం కనకయ్య.



టేకులపల్లి, విజన్ ఆంధ్ర మార్చి 7: టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు బానోత్ రజిత--రాంబాబు, బానోత్ అనుష--సాయి కుటుంబాలకు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.అలాగే అదే గ్రామంలో ఐటీడీఏ ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు మాలోత్ కుమారి--బాలకృష్ణ, భూక్యా సునీత--శ్రీనుల ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

తదనంతరం ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మద్రాస్ తండాలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని గ్రామ పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, స్థానిక సర్పంచ్ మాలోత్ గాంగ్లీ, హౌసింగ్ ఏఈ సునావత్ గణేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షునిగా సంత శ్రీకాంత్ రెడ్డి



మల్యాల, మార్చి 07 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామ నేతాజీ యూత్ క్లబ్ నూతన అధ్యక్షునిగా సంత శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో నిర్వహించిన యూత్ క్లబ్ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

?అనంతరం నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు సంత శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా యూత్ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ, ఐక్యమత్యంతో సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

?ఈ కార్యక్రమంలో నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నుంచి డబ్బుల వసూళ్లు... ఎన్ఎస్‌యూఐ ఆగ్రహం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 6, 7వ తరగతులు చదువుతున్న విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు.విద్యార్థులను ప్రశ్నించగా, పరీక్షల ఫీజు పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ.100 చొప్పున తీసుకున్నారని వారు తెలిపారు. దీనిపై ఉపాధ్యాయులను ప్రశ్నించగా జిరాక్స్‌లు, పరీక్ష పేపర్ల ఖర్చుల కోసం డబ్బులు తీసుకున్నామని చెప్పారు. అలాగే దాతలు అందించిన టీ-షర్టు సరిపోకపోవడంతో వాటి కోసం విద్యార్థుల నుంచి రూ.200 వసూలు చేశామని తెలిపారు.అయితే ఉపాధ్యాయుల సమాధానాలు పొంతనలేని విధంగా ఉన్నాయని ఎన్ఎస్‌యూఐ నాయకులు ఆరోపించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నుంచి ఈ విధంగా డబ్బులు వసూలు చేయడంపై ఎన్ఎస్‌యూఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా, అదే పాఠశాలలో హెడ్మాస్టర్ గా మరియు ఎంఈఓ బాధ్యతలు నిర్వహిస్తున్న పరిస్థితుల్లో ఈ ఘటన జరగడం ప్రజల్లో అయోమయానికి దారితీస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలల మాదిరిగా మారుతున్నాయా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ప్రకారం 1 నుంచి 8వ తరగతి వరకు చదివే విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి డబ్బులు వసూలు చేసిన ఉపాధ్యాయులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు.

# ఎంపీడీఓ పర్యవేక్షణలో ముస్తాబాద్‌లో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం ప్రారంభం

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమం మొదటి రోజున మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) లచ్చాలు పర్యవేక్షణలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని దళితవాడలో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రంను ఎంపీడీఓ లచ్చాలు పరిశీలించారు. పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రపరిచారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, విద్యార్థులకు సూచించారు.అలాగే పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలపై కూడా అధికారులు పరిశీలన చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీఓ లచ్చాలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేయడానికి అధికారులు, గ్రామ ప్రజలు, స్థానిక సంస్థల ప్రతినిధులు కలిసి పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అందుబాటులో నాణ్యమైన విష్ణు డ్రై క్లీనింగ్ సేవలు

మర్పల్లి మార్చ్ 07 (విజన్ ఆంధ్ర):నేటి సమాజంలో మనిషి ధరించే బట్టలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఖరీదైన దుస్తులు, పట్టు చీరలు, కోట్లు, సూట్లు వంటి ప్రత్యేక దుస్తులు ఎప్పటికప్పుడు కొత్తలాగా కనిపించేందుకు డ్రై క్లీనింగ్ సేవలు కీలకంగా మారాయి. ఆధునిక యంత్రాలతో బట్టలపై ఉన్న మరకలను తొలగించి వాటి నాణ్యతను కాపాడుతూ శుభ్రపరచి వినియోగదారులకు అందిస్తున్నారు. మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన విష్ణు డ్రై క్లీనింగ్ లో సాధారణంగా ఉతికితే దెబ్బతినే దుస్తులను ప్రత్యేక పద్ధతుల్లో శుభ్రపరచడం వల్ల బట్టలు మెరుపుగా, కొత్తలాగా మారుతున్నాయని నిర్వాహకులు విష్ణు, రజనీకాంత్ తెలిపారు. అందుబాటు ధరల్లో నాణ్యమైన డ్రై క్లీనింగ్ సేవలు అందిస్తున్నామని వాష్ ఫోల్డ్ ,లాండ్రీ, ఐరన్, ఫోల్డ్ , శారీరోలింగ్, పట్టు సారీ రోలింగ్, సిల్క్ సారీ , తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని అందరికీ అందుబాటులో ఉండే ధరలకు ఈ సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మందమర్రి,మార్చి 07(విజన్ ఆంధ్ర) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి మండలం క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.?ఈ వేడుకల్లో భాగంగా పురపాలక సంఘంలోని మహిళా ప్రతినిధులను,కౌన్సిల్ సభ్యులకు, మెప్మా సిబ్బందికి, కార్యాలయ మహిళా సిబ్బందికి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి రంగంలోనూ వారు తమ ప్రతిభను చాటుతున్నారని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే షకీల్ జన్మదిన వేడుకలు

బోధన్, మార్చి07 (విజన్ ఆంధ్ర) : బోధన్ మాజీ శాసన సభ్యులు మొహ్మద్ షకీల్ అమీర్ జన్మదిన వేడుకలను బోధన్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శనివారం షకీల్ జన్మదినం పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు. ముందుగా పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెర్క రామకృష్ణ, అడ్లూరి నరేష్, బాకోళ్ల శివ, వెంకటేష్, అజయ్, శివకుమార్, హరి శంకర్ తదితరులు ఉన్నారు.

## ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### 18వ వార్డులో శుభ్రత చర్యలకు శ్రీకారం చుట్టిన కౌన్సిలర్ నాజియా మక్బూల్



కల్వకుర్తి (విజన్ ఆం ధ్ర) : 2 మార్చి 2026 : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని మున్సిపల్ కౌన్సిలర్ నాజియా మక్బూల్ తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే వార్డు అభివృద్ధికి కృషి ప్రారంభించానని చెప్పారు. 18వ వార్డులో శిథిలావస్థలో ఉన్న ఇళ్ల మధ్య విస్తారంగా పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. పరిసరాలు శు భ్రంగా ఉండేలా చర్యలు చేపట్టామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి కోసం చురుకుగా చర్యలు తీసుకుంటున్న కౌన్సిలర్ నాజియా మక్బూల్‌కు సందర్భంగా స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు షన్ను తదితరులు పాల్గొన్నారు.

## గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలో మరియు మండలంలోని గ్రామాలలో గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు మరియు పెన్నులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పంపించిన పరీక్షా ప్యాడ్లు, పెన్నులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యతోనే భవిష్యత్తు బలపడుతుందని, మన విద్యార్థుల విజయమే మన అందరి గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేందర్రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల



అంజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, అన్వర్, శీలం స్వామి, భరత్ ,నవాజ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి

### ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్

నారాయణఖేడ్, మార్చ్ 6(విజన్ ఆంధ్ర ) ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం, పాఠశాల మౌలిక వసతుల కల్పనకై నిరంతరము దాతల సహకారం అందించడం అభినందనీయమని జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ అన్నారు. శుక్రవారం నాడు చంద్రశేఖర్ ఆచార్య మిత్రులు సాఫ్ట్వేర్ ఉద్యోగి సహకారంతో 10 వేల విలువగల ఇన్వర్టర్ పరికరాన్ని పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం దాతల సహకారంతో 900 మంది విద్యార్థులకు బ్యాగులు విద్యా సామాగ్రి , ఆంగ్ల నిఘంటువులు, క్రీడా సామాగ్రీ, క్రీడా దుస్తులు , ఇలా అనేక వసతులు కలిగించడం జరిగిందన్నారు. పీఎం శ్రీ పథకం ద్వారా విద్యార్థులకు వివిధ ప్రాంతాలకు విజ్ఞాన విహారయాత్ర తీసుకెళ్లడం జరిగిందని అదేవిధంగా ఈరోజు



ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా హైదరాబాద్ లో అనూస్ బ్యూటిషియన్ కేంద్రాన్ని సందర్శించడం కోసం విద్యార్థులు వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్, దన్సింగ్ , చరణ్ సింగ్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పొనుగోడు రిజర్వాయర్‌లో యువకుడి మృతదేహం లభ్యం

గరిడేపల్లి, మార్చి 7 విజన్ ఆంధ్ర మండల పరిధిలోని పొనుగోడు రిజర్వాయర్‌లో శనివారం ఒక యువకుడి మృతదేహం లభ్యమయింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు.

మృతుడి వివరాలు:

మృతుడిని నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఏషాల సతీష్ (37) గా గుర్తించారు. ఇతని తండ్రి పేరు మట్టయ్య. మృతుడు పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా పోలీసులు ధృవీకరించారు.

ఘటన నేపథ్యం:

రిజర్వాయర్ నీటిలో మృతదేహం తేలుతూ ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సతీష్ మృతదేహాన్ని బయటకు తీయించి, పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సతీష్ మిర్యాలగూడ నుండి ఇక్కడికి ఎలా వచ్చాడు? ఇది ప్రమాదవశాత్తు జరిగిన మరణమా లేక ఆత్మహత్యా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు ఎస్ఐ చలి కంటి నరేష్ తెలిపారు



## నవవధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

### సమాజ సేవలో మ్యాకల కనకయ్య సేవలు అభినందనీయం - సర్పంచ్ భవాని బాలకిషన్, ఉప సర్పంచ్ సుధాకర్

మర్కుక్, మార్చి 07 (విజన్ ఆంధ్ర) : సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండల అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మరోసారి తన ఉదారత చాటుకున్నారు శనివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన నారని నరసమ్మ శరదయ్య కుమార్తె నవవధువు సుప్రియ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ చేయడంలో తృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు, నూతన వధూవరులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు, అనంతరం గ్రామ సర్పంచ్ భవాని బాలకిషన్, ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్ మాట్లాడుతూ మ్యాకల కనకయ్య ముదిరాజ్ సేవలు అభినందనీయమని, తన వద్దకు వచ్చిన వారికి అండగా ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, బంగారం ధర కొండెక్కిన తన మంచితనాన్ని చాటుకుని నవవధువుకు పుస్తె మెట్టెలు అందజేయడం సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బోయిని మల్లేష్, దండు కరుణాకర్, లక్ష్మీ కరుణాకర్ తాడెం రాజు, మల్లేష్, వెంకటేష్, కనకయ్య, ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, యూత్ అధ్యక్షులు బోయిని మురళి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా నిరోధానికి సాలూర వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు...

## జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన టీ.జి.ఎం.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా

బోధన్, మార్చి 07 (విజన్ ఆంధ్ర): పొరుగు రాష్ట్రాల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అడ్డుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా సరిహద్దులోని బోధన్ డివిజన్ సాలూర వద్ద టీ.జీ.ఎం.డీ.సీ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ ను నెలకొల్పారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా చెక్ పోస్ట్ ను శనివారం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ చెక్ పోస్ట్ వద్ద వేయింగ్ మెషిన్ తో ఇసుక వాహనాల తనిఖీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా అక్రమ ఇసుక రవాణాతో పాటు, ఓవర్ లోడింగ్ ను సైతం నిరోధించేందుకు ఆస్కారం కలిగిందని ఎం.డీ భవేష్ మిశ్రా ఈ సందర్భంగా వెల్లడించారు. ఆన్లైన్ లో బుకింగ్ చేసుకుని మహారాష్ట్ర నుండి నిర్ణీత పరిమాణంలో నిబంధనలకు అనుగుణంగా ఇసుకను తరలించవచ్చని, అయితే సాలూర చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఇదివరకు చెక్ పోస్ట్ లేకపోవడం వల్ల ఇసుక రవాణా విషయంలో పలు అక్రమాలు జరిగేవని, ఈసారి అలాంటి వాటికి ఆస్కారం లేకుండా రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సాలూర వద్ద జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రత్యేకంగా చెక్ పోస్ట్



ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడంతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుందని తెలిపారు. అంతేకాకుండా ఓవర్ లోడ్ సమస్యను నిరోధించడం ద్వారా రోడ్లు చెడిపోకుండా, రోడ్డు ప్రమాద సంఘటనలు జరుగకుండా నిలువరించవచ్చని అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ కు సమీపంలోనే మహారాష్ట్ర ఇసుక క్వారీలు ఉన్నందున ఇసుక అవసరమైన వారికి తక్కువ ధరకే ఇసుక లభ్యం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంజీరాలో ఇసుక తవ్వకాలకు సంబంధించి సరిహద్దు సమస్య తలెత్తకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ భూభాగాన్ని గుర్తిస్తూ స్పష్టంగా సరిహద్దులు ఏర్పాటు చేశామని అన్నారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని, ఇటీవల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలోనూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని ఆదేశించడం జరిగిందని గుర్తు చేశారు. ఇసుక తవ్వకం, రవాణాలో పారదర్శకత కోసం ప్రభుత్వం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటికే నిజామాబాద్ సహా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని ఎం.డీ భవేష్ మిశ్రా గుర్తు చేశారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చెక్ పోస్ట్ నిర్వహణ సజావుగా జరగాలని, గట్టి నిఘాను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏ.డీ సంజయ్, ల్యాండ్ అండ్ సర్వే ఏ.డీ అశోక్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి.. వీరుపాక ప్రణవి రెడ్డి

కుకునూరుపల్లి, మార్చి 07, విజన్ ఆంధ్ర : నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని మాజి ఎంపీటీసీ వీరుపాక ప్రణవి రెడ్డి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతు చిన్న గ్రామంలో జన్మించిన తాను జీవిత ప్రయాణాన్ని ఉపాధ్యాయురాలిగా ప్రారంభించానన్నారు . పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉపాధ్యాయురాలిగా ఎంతో నిబద్ధతతో సేవలు అందించానని తెలిపారు. తరువాత తన భర్త వీరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆశయాలకు తోడుగా రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజాసేవలో భాగమయ్యానన్నారు . ఎర్రవల్లి ఎంపీటీసీగా ఐదేళ్ల పాటు ప్రజలకు సేవలు అందిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేశానని పేర్కొన్నారు . అదేవిధంగా మహిళా కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షురాలిగా మహిళల సమస్యలను ముందుకు తీసుకువచ్చి వారి హక్కుల కోసం గొంతు వినిపిస్తున్నానన్నారు. రెడ్డి సమాజ ఐకమత్యం కోసం, రెడ్డి సంఘ శ్రేయస్సు కోసం కూడా నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. కరోనా మహమ్మారి సమయంలో గ్రామ ప్రజలకు కూరగాయలు పంచడం, మాస్కులు పంపిణీ చేయడం, సానిటైజేషన్ కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచానన్నారు. సమాజ సేవే తన జీవిత లక్ష్యమని భావిస్తూ మహిళల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ



ముందుండి సహాయం చేస్తానని ఆమె తెలిపారు. తాను చేసిన సేవలను గుర్తించి "ఆదర్శనంది" అవార్డుతో సత్కరించడం జరిగిందన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి సమాజ సేవలో పాల్గొంటే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గల సమావేశపు హాలు లో బోధన్ నియోజకవర్గంలోని ఆయా మండల స్థాయి అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇంచార్జి ఆర్డీఓ నగేష్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఎడపల్లి, రెంజల్, నవీపేట్, సాలూర, బోధన్ మండలాలలో ఏయే సమస్యలు ఉన్నాయో అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిపాదిత అంచనాలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు కావడమే ఈ 99రోజుల ప్రణాళిక ప్రధాన లక్ష్యమన్నారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ఎంఈఓ పానుగొంతు శత్రు నాయక్

గరిడేపల్లి, మార్చి 8 విజన్ ఆంధ్ర: మహిళలు స్వయంశక్తితో ఎదిగి అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈఓ మరియు ప్రధానోపాధ్యాయులు పానుగోతు ఛత్రునాయక్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గరిడేపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో మహిళా ఉపాధ్యాయులకు ముందస్తు వేడుకలు నిర్వహించి, వారిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండటం శుభపరిణామన్నారు. ముఖ్యంగా బోధనా వృత్తిలో మహిళలు ఉండటం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. కన్నతల్లి తన బిడ్డలకు ఏ విధంగానైతే క్రమశిక్షణ, మంచి బుద్ధులు నేర్పుతుందో, అదే రీతిన ఉపాధ్యాయునులు పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పుతున్నారని కొనియాడారు.

మంచి, చెడుల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర మరవలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయునులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# హైదరాబాద్‌లో రాయల రవన్న పదవ వర్ధంతి రాష్ట్ర సదస్సు

## - జయప్రదం చేయాలని పిలుపు

తుంగతుర్తి, మార్చి 7 ( విజన్ ఆంధ్ర) : మార్చి 10వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న కామ్రేడ్ రాయల రవన్న పదవ వర్ధంతి సందర్భంగా జరుగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సి.పి.ఐ (ఎం--ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత విప్లవోద్యమ నిర్మాతగా పేరుపొందిన కామ్రేడ్ రాయల రవన్న (సుభాష్ చంద్రబోస్) పదవ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సి.పి.ఐ (ఎం--ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు, ప్రముఖ రాజకీయ ఆర్థిక విశ్లేషకుడు పరకాల ప్రభాకర్, ప్రముఖ విద్యావేత్త వై.వి. రమణ రావు ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. భారత విప్లవోద్యమంలో కనిపించిన అతివాద, మితవాద అవకాశవాద రాజకీయాలను ఎదుర్కొంటూ సరైన విప్లవ పంథాను నిర్దేశించిన రాయల రవన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని చెప్పారు.

"అధ్యయనం -- ఆచరణ" విడదీయరాని సంబంధం కలిగినవని, నిరంతర అధ్యయనం మరియు ఆచరణ ద్వారానే విప్లవోద్యమాన్ని



ముందుకు తీసుకెళ్లాలని రవన్న కార్యకర్తలకు బోధించేవారని నాగయ్య పేర్కొన్నారు. ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ రాజకీయ--ఆర్థిక పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో వాటిని సమగ్రంగా అధ్యయనం చేసి సరైన పంథాను నిర్దేశించుకోవడం విప్లవకారుల తక్షణ కర్తవ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గొడ్డలి నరసయ్య, నాయకులు పెరుమాళ్ళ భాస్కర్, ఈర్గాల ప్రసాద్, బరపటి వెంకన్న, ఉబ్బని జ్ఞానసుందర్, ఈర్గాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్ రాజిరెడ్డి...



బోధన్, మార్చి07 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల గ్రంథాలయ శాఖ ను నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి శనివారం సందర్శించారు. శాఖ గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న విభాగాలను పరిశీలించారు. గ్రంథాలయంలో అందుతున్న సౌకర్యాల గురించి పాఠకులను వివరాలు అడిగి తెలుసుకుని,నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి..



బోధన్, మార్చి07 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రక్రియ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గల సమావేశపు హాలు లో బోధన్ నియోజకవర్గంలోని ఆయా మండల స్థాయి అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇంచార్జి ఆర్డీఓ నగేష్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఎడపల్లి, రెంజల్, నవీపేట్, సాలూర, బోధన్ మండలాలలో ఏయే సమస్యలు ఉన్నాయో అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిపాదిత అంచనాలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు కావడమే ఈ 99రోజుల ప్రణాళిక ప్రధాన లక్ష్యమన్నారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు 21.04 కోట్ల ఆర్థిక సంఘం నిధులు విడుదల

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, మార్చి 07(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీలకు 21 కోట్ల నాలుగు లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న 13 గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు 2023-24, 2024-25 సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు 13 జనవరి 2026, 17 ఫిబ్రవరి 2026, 26 ఫిబ్రవరి 2026 తేదీలలో మూడు విడతల్లో మొత్తం ఇప్పటి వరకు దాదాపు 21 కోట్ల 4 లక్షల రూపాయలు విడుదల కావడం జరిగిందని, ఇందులో అన్ టైడ్ గ్రాంట్ 5 కోట్ల 73 లక్షలు, టైడ్ గ్రాండ్ 15 కోట్ల 31 లక్షలు ఉన్నాయని తెలిపారు.

అన్ టైడ్ గ్రాంట్ నిధులతో సంబంధిత కరెంట్ బిల్లుల చెల్లింపు, జీతాల చెల్లింపు, ఇతర కార్యాలయ ఖర్చులు ఉంటాయని, టైడ్ గ్రాంట్ నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఒక మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుంది

## =మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క

రామగిరి మర్చి-07(విజన్ ఆంధ్ర ) : నేటి సమాజంలో మహిళలు చదువు, ఉద్యోగం, రాజకీయాలు, క్రీడలు అన్నింటిలోనూ ముందంజలో ఉన్నారు. గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొప్ప బలం. మహిళ సాధికారత అంటే కేవలం ఒక నినాదం కాదు... అది ఒక సామాజిక విప్లవం. ప్రతి మహిళకు గౌరవం, సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం మన అందరి బాధ్యత.మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. మహిళలు ముందుకు వస్తే కుటుంబం ముందుకు వస్తుంది... కుటుంబం ముందుకు వస్తే దేశం ముందుకు సాగుతుంది.అందుకే మనందరం మహిళల గౌరవాన్ని కాపాడుతూ, వారి అభివృద్ధికి తోడ్పడాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్ మండలంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆమె పత్రిక ప్రకటన విడుదల చేశారు. మహిళలందరూ సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని రాజకీయాల్లోకి సైతం రావాలని పిలుపునిచ్చారు. ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అన్నట్టుగా మహిళలు అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించినప్పుడే మన రాష్ట్రం, మన దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. మన రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులను సమర్థవంతంగా ఉపయోగించుకుని అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలులో ఉండటం వల్ల మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగిన తరుణంలో అదే ఉత్సాహంతో మరిన్ని అవకాశాలు చేజిక్కించుకోవాలని మహిళలకు సూచించారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి....

## -సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి07(విజన్ ఆంధ్ర); శనివారం అర్ధరాత్రి నుంచి వంట గ్యాస్ పై 65 రూ, కమర్షియల్ గ్యాస్ పై 115 రూపాయలు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ దేశాలు చేస్తున్న యుద్ధం సాకుతో ప్రజలపై గ్యాస్ భారం మోపి ప్రజలను ఇబ్బందుల గురి చేస్తే ప్రజా ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ధరలు తగ్గిస్తామని జీఎస్టీ తగ్గడం వల్ల నిత్యవసర వస్తువుల ధరలు బాగా తగ్గుతాయని చెప్పిన తగ్గకపోగా విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఒకపక్క ఉపాధి లేక నిజ వేతనాలు పడిపోయి కార్మిక వర్గం పేదలు చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతుంటే వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం యుద్ధం సాకుతో ప్రజలపై గ్యాస్ భారం మోపితే అన్ని ధరలు పెరిగి మరింత ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.యుద్ధం వలన ధరలు పెరిగితే కేంద్ర ప్రభుత్వ భరించి ప్రజలకు చౌకగా గ్యాస్ అందజేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఇస్తున్న గ్యాస్ సబ్సిడీని పూర్తిగా ఎత్తివేసిన కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక సాకు చూపి మళ్లీ గ్యాస్ భారం ప్రజలపై మోపడం అన్యాయమని అన్నారు. గ్యాస్ ధరలు తగ్గించకపోతే ఏప్రిల్ లో జరిగే ఆరు రాష్ట్రాలలో ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

# స్క్రాప్ దొంగను పట్టుకున్న పంచాయతీ సిబ్బంది

## - గంజాయి మత్తులో పోలీసుల ముందే వీరంగం.

## - స్థానికుల సహాయంతో పోలీస్ స్టేషన్ తరలింపు.

నందిగామ:మార్చ్ 07(విజన్ ఆంధ్ర న్యూస్) : నందిగామ మండలంలోని సిడితాండలో శనివారం ఉదయం స్క్రాప్ దొంగిలించే చిల్లర యువకుడ్ని పట్టుకున్నారు. గంజాయి మత్తులో తరచూ చిల్లర దొంగతనంలకు అలవాటు పడి జల్సా చేస్తున్న బండకుంట తండాకు చెందిన సన్నీ(25) అనే యువకుడ్ని వ్యవసాయ బోరుబావి మోటార్ల వద్ద కేబుల్ వైర్లు కట్ చేసి నిప్పంటిస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. గంజాయి మత్తులో ఉన్న చిల్లర దొంగ వద్ద కటింగ్ ప్లేయర్, దొంగిలించిన కేబుల్ వైర్లు ఉన్నాయి. ఈ సంఘటన విషయమై సర్పంచ్ గబ్రు చౌహాన్ యువకుని అడ్రస్ వివరాలను ఆరా తీసి స్థానిక పోలీసులకు అప్పగించారు. పోలీసుల ముందే యువకుడు పంచాయతీ సిబ్బందిపై వీరంగం సృష్టించాడు. ఎట్టకేలకు స్థానికుల సహాయంతో పోలీస్ వాహనంలో స్టేషన్ కు తరలించారు.

# జై భీమ్ దీక్ష చేపట్టడం గర్వకారణం - రామ్ సైదులు

గరిడేపల్లి మార్చి 8 విజన్ ఆంధ్ర :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరిస్తూ, రాజ్యాంగ గొప్పతనాన్ని చాటిచెప్పేలా జై భీమ్ దీక్ష చేపట్టడం ఎంతో గర్వకారణమని తెలంగాణ మాదిగ జేఏసీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు పేర్కొన్నారు. దీక్షా స్వీకరణ కార్యక్రమం శనివారం గరిడేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. - పొనుగోడు గ్రామానికి చెందిన నందిపాటి నరహరి అంబేద్కర్ దీక్షను స్వీకరించారు. - ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి, నరహరికి నీలి కండువా కప్పి మాలను వేసి దీక్షను ప్రారంభించారు. మానవ హక్కుల కోసం పోరాడి, అందరికీ సమన్యాయం కల్పించిన మహనీయుడు అంబేద్కర్. దళిత జాతి ఉద్ధరణతో పాటు, మహిళలు, కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి అమోఘం. రామ్ సైదులు ఓటు హక్కు: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యానికి పునాది వేశారు.

- సమానత్వం: కులమతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పించడంలో రాజ్యాంగమే ప్రధాన ఆయుధమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు:

- పిడమర్తి అంజి (మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్)
- కోట వీరస్వామి (తెలంగాణ సంస్కృతి సంఘం నాయకులు)
- అనంతు కర్నాకర్ గౌడ్ (స్ఫూర్తి యువజన సంఘం అధ్యక్షుడు)
- రణపంగా శ్రవణ్ (జై భారత్ జిల్లా నాయకులు)
- నకిరేకంటి రమేష్, రామ్ మధు (వార్డు మెంబర్లు)
- ఇతర నాయకులు: కీసరి నాగయ్య, పాతకోటి లింగారెడ్డి, నందిపాటి రమేష్, మేదారి రాంబాబు, పిట్ట నర్సయ్య, పందిరి చంటి తదితరులు పాల్గొన్నారు.

## స్క్రాప్ దొంగను పట్టుకున్న పంచాయతీ సిబ్బంది

- గంజాయి మత్తులో పోలీసుల ముందే వీరంగం
- స్థానికుల సహాయంతో పోలీస్ స్టేషన్ తరలింపు



నందిగామ:మార్చ్ 07(విజన్ ఆంధ్ర న్యూస్) : నందిగామ మండలంలోని సిడితాండలో శనివారం ఉదయం స్క్రాప్ దొంగిలించే చిల్లర యువకుడ్ని పట్టుకున్నారు. గంజాయి మత్తులో తరచూ చిల్లర దొంగతనంలకు అలవాటు పడి జల్సా చేస్తున్న బండకుంట తండాకు చెందిన సన్నీ(25) అనే యువకుడ్ని వ్యవసాయ బోరుబావి మోటార్ల వద్ద కేబుల్ వైర్లుకట్ చేసి నిప్పంటిస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. గంజాయి మత్తులో ఉన్న చిల్లర దొంగ వద్ద కటింగ్ ప్లేయర్, దొంగిలించిన కేబుల్ వైర్లు ఉన్నాయి. ఈ సంఘటన విషయమై సర్పంచ్ గబ్రు చౌహాన్ యువకుని అడ్రస్ వివరాలను ఆరా తీసి స్థానిక పోలీసులకు అప్పగించారు. పోలీసుల ముందే యువకుడు పంచాయతీ సిబ్బందిపై వీరంగం సృష్టించాడు. ఎట్టకేలకు స్థానికుల సహాయంతో పోలీస్ వాహనంలో స్టేషన్ కు తరలించారు.

## గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగంగా విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ మోడల్ స్కూల్‌లో పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమం ద్వారా పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం చిప్పలపల్లి సర్పంచ్ మాచేటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ శాఖ గ్రామ అధ్యక్షుడు తాడేపు అనిల్, ఉపాధ్యక్షుడు ఆకారం బాలచంద్రు, చిప్పలపల్లి సర్పంచ్ మాచేటి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ తాడేపు ఎల్లం, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కోమటి రాజమల్లు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెండవ రోజు హుస్నాబాద్ మండలంలోని అన్ని జీపీలలో శ్రమదానం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామపంచాయతీ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడి సెంటర్లు,హాస్టల్స్,డంపింగ్ షెడ్లు నిర్వహణ,ఇతర ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రపరచడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు,ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ రామగిరి రమేష్ వీణా, ఎంపీవో జి.మోహన్,ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**-కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రతి జర్నలిస్టు కు ఇండ్లు ఇవ్వాలి!**

**-పలు మండలాల్లో నిలిచి పోయిన జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి!!**

**-జీతం ఎరగని సేవకులు జర్నలిస్టులు, వారికి అండగా బీఎస్పీ పోరాటం!**

**-బీఎస్పీ నియోజక వర్గ ఇంచార్జి మునిస్వామి**

కొల్లాపూర్ మార్చి 7 : (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించి,అక్రిడేషన్ కార్డు లను జారీ చేయాలని బీఎస్పీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి మునిస్వామి అన్నారు. శనివారం చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొల్లాపూర్ నియోజక వర్గంలో గత కొన్ని ఏళ్ల నుంచి చిన్నంబావి,కొల్లాపూర్ కొల్లాపూర్ తాలూకా లోని అన్ని మండలంలో జర్నలిస్ట్ లకు కేటాయించిన స్థలాలు,ఇండ్ల నిర్మాణం లో ఉన్న ఇండ్లను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రద్ధ కనబరిచి జీతం ఎరగని సేవకులు అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చిన్నంబావి లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు చేసి జర్నలిస్ట్ కాలనీ పేరుతో గతంలో ఇండ్ల నిర్మాణం చేసి స్వతహాగా లక్షల రూపాయల డబ్బులు పెట్టిన జర్నలిస్ట్ లకు న్యాయం చేయాలని, అట్టి నిర్మాణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ప్రతి మండల జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని అలాగే వారికి అక్రిడేషన్ కార్డు సైతం త్వరగా జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆక్రిడేషన్ కార్డు జారీలో విడుదల చేసిన 252 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, జర్నలిస్టులకు న్యాయం జరగకపోతే బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య,తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతిక వ్యవసాయం పై రైతులు...

### డ్రోన్ సహాయంతో క్రిమిసంహారకమందు స్ప్రే...

విజన్ ఆంధ్ర : శంకర పట్నం: రైతులు సాంకేతిక వ్యవసాయంపై దృష్టి సారిస్తున్నారు. డ్రోన్ సహాయముతో వరి పంటపై క్రిమి కీటకాల నివారణ మందు స్ప్రే చేయడం జరుగుతుంది. రైతులు వరి పంటకు క్రిమి కీటకాలు సోకి వరి పంటను నాశనం చేయడంతో గతంలో హ్యాండ్ పంపు ద్వారా రైతులు స్వతగా మందులను స్ప్రే చేసేవారు. తదనంతరం చార్జింగ్ పంపులు రావడంతో విద్యుత్తుతో క్రిమిసంహారక నివారణ కోసం ఉపయోగించే డబ్బాలను చార్జింగ్ పెట్టుకుని స్ప్రే కొట్టేదం జరుగుతుంది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోవడంతో ప్రస్తుతం డ్రోన్ సహాయముతో పంటలపై క్రిమిసంహారకమందు స్ప్రే చేయడం జరుగుతుందని, కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో గోపగోని బసవయ్య గౌడ్ అనే రైతు తన వ్యవసాయ పొలంలో డ్రోన్ సహాయముతో క్రిమిసంహారక



మందు స్ప్రే చేయించడం జరిగిందని, తనకు ఉన్న వ్యవసాయం లో కూలీలతో మరిపంటపై స్ప్రే చేయిస్తే సుమారు ఆరేడు గంటలు పట్టిదని, డ్రోన్ సహాయముతో వరి పంటలపై స్ప్రే చేస్తే ఎకరాకు ఐదు నిమిషాలు మాత్రమే పడుతుందని డ్రోన్ యజమాని, నిర్వాహకుడు తెలిపాడు.

# కొడిమ్యాల మండలంలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రం మరియు ధమ్మాయిపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రం మరియు ధమ్మాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులు, గ్రామపంచాయతీ భవనం, ఆంగన్‌వాడీ కేంద్ర భవనం తదితర అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

అలాగే గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుతూ సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, జిల్లా హౌసింగ్ అధికారి ప్రసాద్, ఎమ్మార్వో, ఎంపిడివో, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 07,(విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం సాయికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ను వినియోగంలోకి తేవాలని వినతి



ముధోల్:07మార్చ్ : విజన్ ఆంధ్ర నిర్మల్ జిల్లా :ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ హై స్కూల్ మైదానంలో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను బాగుచేయాలని మార్నింగ్ వాకర్ సభ్యులు శనివారం గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పెద్దలు,యువకులు, పిల్లలు, మహిళలు ఉదయం, సాయంత్రం సమయాల్లో జిమ్ లో వ్యాయామం చేసేవారన్నారు. ఓపెన్ జిమ్ కు సరైన పర్యవేక్షణ లేకపోవ డంతో ఉన్న పరికరాలు విరిగిపోవడం, ఓడిపోవడం అయ్యాయన్నారు. వెంటనే ఓపెన్ జిమ్ ను వాడుకలోకి తీసుకురావాలని వినతిపత్రంలో కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో ఉపసర్పంచ్ కోరి లావణ్య-సాయినాథ్, యువకులు భాస్కరోల్ల లవన్, రవీందర్, సంతోష్, అరవింద్, రాకేష్, ఎల్లయ్య, శివకుమార్, రాజు, సాయి ఉన్నారు.

# దౌల్తాబాద్ బీసీ మరియు ఎస్సీ హాస్టల్ పక్కనుండి మోరీల దుర్వాసన

## -పట్టించుకోని సంబంధిత అధికారులు

## -హాస్టల్ వార్డెన్లు బద్రి ప్రసాద్ శ్రీనివాస్

హత్నూర 7 మార్చ్ (విజన్ఆంధ్ర) మండల పరిధిలోని నస్తిపూర్ గ్రామ శివరిలో గల ప్రభుత్వ బీసీ మరియు ఎస్సీ బాయ్స్ హాస్టల్ హాస్టల్ వార్డెన్ భద్రి ప్రసాద్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రక్కనుండి మురికి నీరు వేళ్ళుచున్నది.వీటివలన వసతి గృహము లోనికి దోమలు రావడం మరియు మురికి దుర్వాసన వస్తున్నది. దీనివలన మా వసతి గృహము విద్యార్థులకు విష జ్వరాలు వస్తున్నాయి.కావున శనివారం నాడు ఎంపీడీవో గారికి మరియు ఆర్ఐ గారికి మా హాస్టల్ దగ్గర నుండి మురికి కాలువ తొలగించాలని వినతి పత్రము అందజేయడం జరిగింది.తమరు మాపై దయతలంచి శాశ్వత పరిష్కారం చూపగలరని కోరుచు పై విషయంను పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా తమరు మాపై దయతలంచి మా వసతి గృహము ప్రక్కనుండి మురికి నీరు వెళ్ళకుండా మాకు శాశ్వత పరిష్కారం చూపగలరని తమరిని సవినయముగా కోరుచున్నాము ఈ వినతిపత్రం సమర్పణంలో విద్యార్థుల తదితరులు పాలుగోన్నారు.



# ముంబాయిలో ఆర్ద్ర సేవా ఫౌండేషన్ సేవలు అమోఘం

## పార్లమెంట్ సభ్యురాలు వర్ష గైక్వాడ్ ప్రశంస



విజన్ ఆంధ్ర ,ముస్తాబాద్ : ముంబాయిలో బందారం రమేష్, బోగ హరికృష్ణ, సుధీర్ పాయి, నాగెల్ల దేవానంద్ల ఆధ్వర్యంలో స్థాపించబడిన స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్ద్ర సేవా ఫౌండేషన్ (సేవా సంస్థ) పేదలకు సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందుతోంది.గత సంవత్సరం స్థాపించబడిన ఈ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముంబాయిలో ప్రముఖంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా ముంబాయి దక్షిణ మధ్య నియోజకవర్గ పార్లమెంట్ సభ్యురాలు మరియు ముంబాయి కాంగ్రెస్ అధ్యక్షురాలు వర్ష గైక్వాడ్ ని ఆర్ద్ర సేవా ఫౌండేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల వివరాలు తెలుసుకున్న ఆమె ప్రత్యేకంగా సంస్థ ప్రతినిధులను అభినందించారు.ముంబాయితో పాటు పన్వేల్, భీవండి, బోరివలీ, దహిసర్ వంటి ప్రాంతాల్లో అనాథ పిల్లల వివరాలు తెలుసుకుని వారికి సహాయ సహకారాలు అందించడం, కేవలం ఒక సంవత్సర కాలంలోనే 80కు పైగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మీకు ఎలాంటి సహాయం కావాలన్నా తన సహకారం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వర్ష గైక్వాడ్ ని కలిసే కార్యక్రమానికి సమన్వయకర్తగా నాగెల్ల దేవానంద్ వ్యవహరించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు బందారం రమేష్ మాట్లాడుతూ, తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకారం అందిస్తున్న దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోయే విద్యా సంవత్సరంలో కనీసం వెయ్యి మంది పేద పిల్లలకు పుస్తకాలు మరియు పెన్నులు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ మార్గదర్శకులు నాగెల్ల దేవానంద్, సుధీర్ పాయి, అధ్యక్షుడు బందారం రమేష్, బోగ హరికృష్ణ, మహేష్ అడ్డగట్ల, రామ్ తివారి, విజయ చిన్నిమిల్లి, బందారం సోనాలి, తనిష్క బోగ, నిధి అడ్డగట్ల, అమర్ కధం తదితరులు పాల్గొన్నారు.

# "స్త్రీల చైతన్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యం"

## ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్



మహాదేవపూర్ మార్చి 07 (విజన్ ఆంధ్ర ) : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల తెలుగు శాఖ ఆచార్యులు శాఖమూరి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, స్త్రీల చైతన్యం మరియు సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచంలో మొదటిసారిగా జర్మనీకి చెందిన ప్రముఖ మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త, కమ్యూనిస్ట్ నాయకురాలు మరియు మహిళా హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధురాలు క్లారా జీటికిన్ 1910 లో డెన్మార్క్ రాజధాని కోపెన్హాగన్లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ మహిళా సమావేశంలో చేసిన ప్రతిపాదన మేరకు ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. అలాగే భారతదేశంలో మహిళల విద్యాభివృద్ధి కొరకు పోరాటం చేసిన మహనీయుల్లో సావిత్రిబాయి పూలే లాంటివారు ప్రముఖ పాత్ర పోషించారని, ఆమె స్ఫూర్తితో నేటి యువతులు విద్యను అభ్యసించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అలాగే నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్లవుతున్నారని అలాంటి వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని దేశ రక్షణ రంగంలో ఆపరేషన్ సింధూర్ లో మహిళలు కనబరిచిన ప్రతిభ పాటవాలు దేశ కీర్తి ప్రతిష్టలతో పాటు మహిళా శక్తిని నిరూపించాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల మహిళ అధ్యాపక అధ్యాపకేతరులను. శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ సివిల్ జడ్జి..

## మహిళలు కుటుంబ సంక్షేమం కోసం శ్రమించే త్యాగశీలులు

## సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర గొప్పది..!

### సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్..!

మహాదేవపూర్ మార్చి 07 (విజన్ ఆంధ్ర ) కుటుంబ నిర్మాణం, సంక్షేమంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని, సమాజ నిర్మాణంలోనూ వారి కృషి చాలా గొప్పదని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గౌరవనీయులు శ్రీ ఏ. నాగరాజ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాటారం మండలం కేంద్రం ఎల్జి గార్డెన్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన జడ్జి గారు మాట్లాడుతూ మహిళ గర్భం దాల్చిన నుండి మరణించే వరకు అనేకమైన కష్టాలు, వివక్షలకు, హింసలకు గురవుతున్నారని, ఆర్థికంగా సామాజికంగా శారీరకంగా వారి యొక్క సర్వం సమాజ శ్రేయస్సు, కుటుంబ శ్రేయస్సు కోసం అర్పిస్తూ సమాజ అభివృద్ధికి వెన్నెముకల తోడ్పాటు అందిస్తున్నారని కొనియాడారు.

మద్యపానం, మత్తు, గంజాయి వంటి దురాలవాట్లను రూపుమాపడానికి మహిళలు తమవంతు గా కృషి చేయాలని వారు సూచించారు. మహిళలకు ఆపద వస్తే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని జడ్జి భరోసానిచ్చారు.

అనంతరం జిల్లా కోర్టులో మహిళా దినోత్సవాన్ని నిర్వహించి మహిళా ఉద్యోగులకు జడ్జి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, డి. ఆర్. డి. ఓ. ప్రాజెక్ట్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి , గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యుష రెడ్డి, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, బయ్యారం సర్పంచ్ ఏనుగల లింగయ్య, మద్దెలపెల్లి సర్పంచ్ రవి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్, కంప అక్షయ, సి.డి. పి. ఓ. ఆర్.రాధిక, న్యాయవాదులు ఆకుల రాము, ఎన్.ప్రశాంత్, అబ్దుల్ కలాం తో పాటుగా, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, సుమారు ఐదువందలమంది మహిళలు పాల్గొన్నారు.



# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఖానాపూర్ : ఖానాపూర్ మండలం సేవ నాయక్ తండ గ్రామంలో 10 లక్షలతో వివో భవనం, 10 లక్షలతో రైతు వర్క్ షెడ్, 12 లక్షలతో అంగన్వాడీ భవనాలకు భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం అనేక అబివృద్ధి సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తున్నాయి అన్నారు. మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేయడమే, రైతులకు ప్రజా ప్రభుత్వ అన్ని విధాలుగా ముందు ఉంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సేవనాయక్ తాండ సర్పంచ్ స్రవంతి గోపి నాయక్, ఉప సర్పంచ్, సంబంధిత అధికారులు, మహిళలు, గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు సర్పంచి ఆర్థిక సాయం

మల్హర్, మార్చి 07 విజన్ ఆంధ్ర : మండలంలోని నాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని తాడువాయి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో తీర్థాల లింగయ్య మృతి చెందగ శనివారం నాచారం గ్రామ సర్పంచ్ ఒగ్రె-వనమ్మ రాజైలు రూ 5116 రూపాయల ఆర్థిక సహాయం అంద జేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల మేనిఫెస్టోలో పేద కుటుంబాలకు అండగా నిలవాలని పెట్టిన మానిఫేస్టోలో బాగంగా అర్థిక సహాయం అందజేసి నట్లు తెలిపారు. పేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే తన వంతుగా సహాయం చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. తీర్థాల లింగయ్య కుటుంబ సభ్యులకు రూ 5016 ఇచ్చి ప్రగాఢ సంతాపం తెలియజేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తూటి లావణ్య దేవేందర్, విజయగిరి మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంప్రదాయాలకు ప్రతిబింబం హోలీ.....

## పొట్టివాణి తండలో ఘనంగా హోలీ సంబరాలు.....

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి07(విజన్ ఆంధ్ర);

నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలంలోని పొట్టివాణితండా గ్రామంలో శనివారం సుమారు 11 సంవత్సరాల తర్వాత గిరిజన సాంప్రదాయ సాంస్కృతి ప్రకారం హోలీ కామ దహన పండుగను గిరిజనులు ఉత్సాహంగా జరుపుకున్నారు. సంప్రదాయ ఆచారాలు, గిరిజన నృత్యాల మధ్య తండావాసులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందం పంచుకున్నారు.తండా కార్భరీ వస్రాం నాయక్,మదిగేరియా సక్క నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు పండుగను ఘనంగా నిర్వహించారు.గిరిజన గీతాలు, నృత్యాలతో తండా అంతా పండుగ కోలాహలంతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దమనుషులు రవి నాయక్ దస్రు నాయక్ వినోద్ నాయక్ రమేష్ రాజు హరిబాబు సేవ అశోక్ జబ్బర్ డీలర్ వెంకటేశ్వర్లు భగవాన్ నాయక్ లాలు తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సోదరభావంతో జరుపుకున్న ఈ వేడుకలు తండాలో ఐక్యతను ప్రతిబింబించాయి.



# తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

గంభీరావుపేట మార్చి 7 (విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి శనివారం రోజున తాసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కోడె రమేష్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తహసిల్దార్ ద్వారా ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు గడుస్తున్న రైతులకు ఇస్తామన్న రైతు భరోసా ఇప్పటికీ వరకు మూడు పంటలకు బాకీ పడ్డ రైతు బారోసాను వెంటనే విడుదల చేయాలి. కౌలురైతుకూలీలకు ఇస్తామన్న 12 వేల రూపాయలను వెంటనే చెల్లించాలి.

వృద్ధులకు ఇస్తామన్న 4000 పెన్షన్ వెంటనే అమలు చేయాలి మరియు మహిళలకు ఇస్తామన్నా 2500 పెన్షన్ వెంటనే అమలు చేయాలి అని500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ వెంటనే చెల్లించాలి. గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అర్హులైన వారికి అందించడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందింది. అని తహసిల్దార్ కు కోడి రమేష్ ఆధ్వర్యంలో భాజపా నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వారితో సెల్ వాజిద్




హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ ఉపాధ్యక్షులు నర్సింలు మోహన్ కార్యదర్శి స్వామి కృష్ణ కాంత్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ బండ దేవయ్య లింగం అంజన్ రావు శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ ఎల్లం శ్రీనివాస్ నరేష్ తిరుపతి పిట్ల రాజేష్ మహేష్ రాకేష్ నవీన్ తో పాటు పలువురు బిజెపినాయకులు పాల్గొన్నారు.

# శ్రీ అక్షర లో ముందస్తుగా ఘనంగా మహిళా దినోత్సవం

శనివారం శ్రీ అక్షర పాఠశాలలో ముందస్తుగా మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై అలరించారు.

పాఠశాలలో ఏర్పాటుచేసిన రకరకాల ఆటల పోటీలలో పాల్గొని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు మరియు వారి తల్లులు కలిసి సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వారి పాదాలకు పూలమాలలు వేసి సత్కరించారు.

ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ, ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ముందస్తుగా పాఠశాలలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. మహిళలు సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, వారి సాధనలు, త్యాగాలు మనందరికీ ప్రేరణనిస్తాయని అన్నారు. అలాగే మహిళ పురుషులకు ధీటుగా గొప్ప గొప్ప స్థాయిలో ఉండి దేశ సేవలో పాల్గొనడం జరుగుతుందని, వారు సాధించిన విజయాలు మనందరికీ గుర్తుగా ఉన్నాయని డైరెక్టర్ జారి కొట్టే సుభాష్ అన్నారు. మహిళలను గౌరవించడం, వారికి సహాయం చేయడం మనందరి కర్తవ్యమని అన్నారు. అనంతరం పాఠశాలలో కార్యక్రమానికి హాజరైన మహిళలను



పాఠశాల కరస్పాండెంట్ జరికోటే సోనాలి మేమంటోలతో సత్కరించి, ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఫుడ్ పేస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించగా వచ్చినటువంటి మహిళమణులు వాటిని పరిశీలించి చక్కగా ఆస్వాదించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్, అకాడమిక్ ఇంచార్జ్ మధు షిండే, మహేందర్ సంతోష్ మహేందర్, ఉపాధ్యాయునిరాలు శివచరణ, స్రవంతి, ఫర్హాద్ బేగం, పూజ, మమత, అస్మా, సుమంగళ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పై యంత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ : మండల కేంద్రంలోని రైతు వేదికనందు వ్యవసాయశాఖ అధికారులు ఆధ్వర్యంలో వ్యవసాయాయంత్రీకరణ పథకం రాయితీపై యంత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు ఖానాపూర్, కడెం, దాస్తురాబాద్, పెంబి మండలాల 41 మంది లబ్ధిదారులకు, పత్రములు, వ్యవసాయ యాత్రికరణ పథకం ద్వారా వ్యవసాయం యంత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం, రైతు వ్యవసాయ రంగంలో ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను ఉపయోగించి రైతులు వ్యవసాయం చేయడం జరుగుతుంది. వారికి ప్రభుత్వం తరపున సబ్సిడీ లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అర్హులైన రైతులకు సబ్సిడీ ద్వారా అందజేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా రైతులకు వ్యవసాయ ఉచితంగా విద్యుత్ అందజేస్తూ రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లను అందజేయడంతో రైతులు మంచి పంటలను పండించి రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా వ్యవసాయ



రంగంలో రైతులు తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగేలా భూషణ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం,-చూనా సుజాత, -చూ నవీన్, దోనికేని దయానంద్, పట్టణ అధ్యకులు కౌన్సిలర్ నిమ్మల రమేష్, కౌన్సిలర్ రాజురా సత్యం, కౌన్సిలర్ గొర్రె గంగాధర్, కౌన్సిలర్ జమ్మల్, మాజీ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందేర్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్యం పనులు



మల్హార్, మార్చి 07 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్లలో శనివారం ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ముమ్మురంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ పారిశుద్ధ్య పనులను డి ఎల్ పి ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం పనులు జరగాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి స్వామి, పంచాయతి కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కిడ్స్ జోరా కార్యక్రమం




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 7 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని సేయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కిడ్స్ జోరా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సరీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు నర్సరీ, ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకు చదువుతో పాటు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీడిమెట్ల, గాజులరామారం సర్కిళ్లలో ప్రజావాణి కార్యక్రమం

### జీడిమెట్లలో దరఖాస్తులు శూన్యం

### - గాజులరామారంలో ఒక టౌన్ ప్లానింగ్ వినతి స్వీకరణ

కొల్లాపూర్ మార్చి 7 : (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించి,అక్రిడేషన్ కార్డు లను జారీ చేయాలని బీఎస్పీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి మునిస్వామి అన్నారు. శనివారం చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొల్లాపూర్ నియోజక వర్గంలో గత కొన్ని ఏళ్ల నుంచి చిన్నంబావి,కొల్లాపూర్ కొల్లాపూర్ తాలూకా లోని అన్ని మండలంలో జర్నలిస్ట్ లకు కేటాయించిన స్థలాలు,ఇండ్ల నిర్మాణంలో ఉన్న ఇండ్లను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రద్ధ కనబరిచి జీతం ఎరగని సేవకులు అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చిన్నంబావి లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు చేసి జర్నలిస్ట్ కాలనీ పేరుతో గతంలో ఇండ్ల నిర్మాణం చేసి స్వతహాగా లక్షల రూపాయల డబ్బులు పెట్టిన జర్నలిస్ట్ లకు న్యాయం చేయాలని, అట్టి నిర్మాణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ప్రతి మండల జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని అలాగే వారికి అక్రిడేషన్ కార్డు సైతం త్వరగా జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆక్రిడేషన్ కార్డు జారీలో విడుదల చేసిన 252 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, జర్నలిస్టులకు న్యాయం జరగకపోతే బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం...

### మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే గుర్తింపు...

### సర్పంచ్ కొల్లు పుల్లమ్మ

చిలుకూరు మార్చి 07:( విజన్ ఆంధ్ర ) : చిలుకూరు మండల కేంద్రంలో పీఎం శ్రీ జెడ్ పి ఉన్నత పాఠశాల లో మహిళా మహిళా దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను, బోధనేతర మహిళలను, మహిళా ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కొల్లు పుల్లమ్మ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా ఆర్థికంగా సాంస్కృతికంగా మరియు రాజకీయ రంగాలలో విజయాలు సాధించాలని ఆ విజయాల ద్వారా గుర్తించబడాలని అన్నారు. మహిళలు సమానమైన హక్కులు సమానత్వం సాధికారత కోసం పాటుపడాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రాజారావు మాట్లాడుతూ ఇల్లాలి చదువు ఈ జగతికి వెలుగులు నింపుతుందని మహిళ లు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా




రాణిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంజాన్ బి, మహిళా ఉపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్ శాంతినికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుక

చర్ల, మార్చి 7 (విజన్ ఆంధ్ర) : జిఎస్ శాంతినికేతన్ విద్యాలయంలో జరిగిన వార్షికోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది, ఏ దేశ భవిష్యత్తయినా తరగతి గదిలోనే ప్రారంభమవుతుందని, విద్యార్థులే రేపటి భారత పౌరులని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని జీఎస్ శాంతినికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరీ శంకర్ అధ్యక్షతన జి లక్ష్మణ్ కుమార్ వ్యాఖ్యాతగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

**క్రమశిక్షణే విజయానికి తొలిమెట్టు: ఎస్సై కేశవ్**

ఈ సందర్భంగా చర్ల ఎస్సై కేశవ్ మాట్లాడుతూ, పాఠశాల నిర్వహణ చాలా ఇబ్బంది కరంగా ఉంటుందని 13 సంవత్సరాలుగా నిర్వహించడం వ్యయ ప్రయాసలు ఉంటాయని పిల్లల్లో వైవిధ్యత ఉంటుందని అది గమనించి తల్లిదండ్రులు దాన్ని గుర్తించాలని అప్పుడే ఉన్నత స్థాయిలో అబ్దుల్ కలం, సచిన్ టెండూల్కర్ ,సునీత విలియమ్స్ వంటి వారు కావొచ్చు అని అన్నారు పిల్లలను చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ముఖ్యంగా ఆంగ్లం, గణిత శాస్త్రాల్లో ఈ పాఠశాల విద్యార్థులు కనబరుస్తున్న ప్రతిభ అద్భుతమని, ఇందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి: ఎంఈఓ పరిటాల వెంకటరమణ**

మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకట రమణ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుకోవడానికి అనువైన వాతావరణాన్ని ఇంట్లో



కల్పించాలని వారిలో కనిపించని ప్రతిభ ఒకటి దాగి ఉంటుందని దాన్ని వెలికి తీయాలని ,పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచి, వారు ఉన్నత శిఖరాలకు ఎదగడానికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. అర్థమెటిక్ విభాగంలో విద్యార్థుల నైపుణ్యాన్ని ఆయన కొనియాడారు. ఎంపీడీవో కే. ఈదయ్య మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెబుతూనే, నేటితరం విద్యార్థులు తెలుగు భాషను మర్చిపోతున్నారని ఆంగ్ల భాష పై మక్కువ పెంచుకుంటున్నారని ఆంగ్ల భాష అవసరమే కానీ తెలుగు భాషను మర్చిపోయేంతగా కాదు అని అన్నారు అనంతరం విద్యార్థులు ఆంగ్ల భాష పుస్తక పఠనం చూసి ఆంగ్ల భాషపై విద్యార్థులు సాధించిన పట్టును మెచ్చుకున్నారు. తల్లిదండ్రుల మాట జవదాటకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఉప సర్పంచ్ కృష్ణార్జున రావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విలువలతో కూడిన విద్యను నేర్చుకుని సమాజానికి ఉపయోగపడాలని కోరారు. డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ మొక్కై వంగనిది మానై వంగునా అన్న సామెతను గుర్తు చేస్తూ, చిన్నప్పటి నుండే పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక

### దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం

### అతిథులను అబ్బురపరిచిన విద్యార్థుల ప్రతిభ

### ముందస్తు మహిళ దినోత్సవం వేడుకలు

దృష్టి సారించాలన్నారు. జిఎస్ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆద్యంతం కట్టిపడేశాయి. చిన్నారి విద్యార్థుల నృత్యాలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనే స్థాయికి సంబంధించిన లెక్కలను విద్యార్థులు ఒక్క క్షణంలో చేసి అతిథులను అబ్బురపరిచారు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను వారి తల్లి దండ్రులకు బహుమతులు అందజేశారు. అతిథులను పాఠశాల యాజమాన్యం మెమెంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు, మార్చి 8 ఆదివారం జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాళ్ళు మహిళ దినోత్సవ వేడుకలను ముందుగానే నిర్వహించారు.

ఉపాధ్యాయినీలు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మేడం మరియు మహిళా ఉపాధ్యాయులు, జ్యోతి, నిలవేణి, సౌజన్య, మౌనిక, శ్రీవిద్య, శ్రీలత, నాగమణి, నీరజ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వధూ-వరులను ఆశీర్వదించిన..... బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి.....



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి07(విజన్ ఆంధ్ర); నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,త్రిపురారం మండలం,పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన గోగుల గోవిందు- విజయ దంపతుల ఆహ్వానం మేరకు తుమ్మడం గ్రామంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్,కోటమైసమ్మ తల్లి గుడి దగ్గర జరుగుతున్న వివాహ మహోత్సవ కార్యక్రమానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూ-వరులు కొండల్-పూజిత లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పెద్దదేవులపల్లి సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ ఇరిగి మహేష్ కుమార్,శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి, వార్డు సభ్యులు వెంకన్న,కాశయ్య,బుజ్జి,పొదిళ్ళ శ్రీను,గణేష్,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,కొప్పు సోమయ్య,అలుగుబెల్లి ఆదిరెడ్డి, అనుముల మురళి, పెద్ద దేవులపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం



ముధోల్:07మార్చ్:విజన్ ఆంధ్ర నిర్మల్ జిల్లా :ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో ఆదివారం బైంసా పట్టణంలోని ఆరుష్ చిన్నపిల్లల ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రావుల లావణ్య -శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవజత శిశువులకు,చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ బందేలచే ఉచిత వైద్య సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం 8 గంటల నుండి 10 గంటల వరకు పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులపై కలెక్టర్ ఆగ్రహం

తెలకపల్లి, మార్చి 7 (విజన్ ఆంధ్ర )ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తనిఖీ చేశారు, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ పనితీరును ఆరా తీశారు ఆరోగ్య కేంద్రం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఒకరోజు ముందుగానే పరిశుద్ధ కార్యక్రమాలు చేయాల్సిందిగా ఆదేశాలు ఉన్నప్పటికీ ఎందుకు పట్టించుకోలేదని సిబ్బందిపై మండి పడ్డారు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో పరిశుభ్రత వాతావరణం కీలకమని చెప్పారు అనంతరం తెలకపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు వివిధ అంశాలు వివరించి అవగాహన చేశారు కలెక్టర్ వెంట సర్పంచి కొమ్ము చంద్రశేఖర్ , తహసిల్దార్ విజయ్ కుమార్ , ఎంపీడీవో శ్రీనివాసులు వార్డు మెంబర్లు మల్లేష్ , రాకేష్ , మక్సుద్ తదితరులు ఉన్నారు.



# జనం వీడి వన ప్రవేశం తో ముగిసిన నాగులమ్మ మహా జాతర

### - మెడిసిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా మందుల పంపిణీ

**ఐదు రోజులుగా సాగిన మహా జాతర**

**భారీ గా పాల్గొన్న ఆదివాసీలు,భక్తులు**

**ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఐదు రోజులు ప్రత్యేక పూజలు**

మంగపేట మార్చి07; (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ : ములుగు జిల్లా మంగపేట మండలం రాజపేట వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామం లో ఐదు రోజుల పాటు నాగులమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా జరిగింది ఐదు రోజుల పాటు జరిగిన జాతర లో ములుగు జిల్లా తో పాటు ఇతర జిల్లాల నుండి ఛత్తీస్ ఘడ్,మహారాష్ట్ర నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు జాతర లో చివరి రోజున మణి రూపం లో ఉన్న నాగులమ్మ అమ్మవారికి ,సడాలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన పూజారులు గండోర్రె గుట్టకు నాగులమ్మ ను,యెర్రట్టల గుట్ట కు సడాలమ్మ ను డోలు వాయిద్యాల నడుమ సాగనంపారు. ఈ సందర్భంగా భక్తులు చల్లగా కాపాడమని నాగులమ్మ కు వేడుకున్నారు.

అమ్మవార్ల వనప్రవేశం తో జాతర ముగిసింది . ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త, ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యం లో పూజలు నిర్వహించగా పూజారులు ,సోడి సత్యం,కుర్సం పుల్లయ్య,కట్టం సమ్మక్క చౌళం భవాని,మడకం సుప్రజ,పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్ ,మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ



కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి,మడకం రాజేశ్వర్ రావు,చౌళం వెంకటేశ్వర్లు కొమరం మాధవ రావు,కొమరం పాపారావు, ఇరప రామకృష్ణ, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు. జాతర కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్య వాదములు-ఆలయ మేనేజింగ్ ట్రస్ట్/ఆలయ ధర్మకర్త- బాడిశ రామకృష్ణ స్వామీజీ

ఐదు రోజుల గా సాగిన నాగులమ్మ మహా జాతర కు సహకరించిన ప్రింట్ మీడియా మిత్రులకు,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు,విద్యుత్ శాఖ అధికారులకు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్త్ నిర్వహించిన ఏటూర్ నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ మంగపేట టివిఆర్ సూరి ,రాజకీయ నాయకులకు,అధికారులకు ఆదివాసి కులపెద్దలకు, జాతరలో మెడికల్ క్యాంపు నిర్వహించిన బ్రాహ్మణపల్లి పి హెచ్ సి సిబ్బందికి తదితరులకు నాగులమ్మ ఆలయ ధర్మకర్త , ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ పూజారులు వడ్డెలు పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు .

# పంచాయతీ కార్మికుల సమస్యలపై ఉద్యమాలకు పిలుపు

### -చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కాగజ్ నగర్ మార్చ్ 07(విజన్ ఆంధ్ర): పంచాయతీ రాజ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఆన్‌లైన్ సమావేశం మార్చి 4న రాష్ట్ర అధ్యక్షుడు గణపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పంచాయతీ కార్మికుల వేతనాల సమస్యలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతం పంచాయతీ కార్మికుల వేతనాలను గ్రామ పంచాయతీల ద్వారా చెల్లించే విధానాన్ని మార్చి, ప్రభుత్వమే నేరుగా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేయాలని యూనియన్ డిమాండ్ చేసింది. ఈ సమస్యపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ క్రమంలో శనివారం మండల స్థాయిలో ఎం.పీ.డి.ఓ కార్యాలయాల ముందు నిరసనలు నిర్వహించి, పంచాయతీ కార్మికుల వేతనాలను ప్రభుత్వమే నేరుగా చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. అలాగే మార్చి 2 న ప్రభుత్వం జారీ చేసిన మెమోను రద్దు చేయాలని కోరారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్మికుల వేతనాలపై ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లపై విస్తృత ప్రచారం చేయాలని,మార్చి 12 నుంచి



14 వరకు జిల్లాల వారీగా ఎమ్మెల్యేల కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు అందజేయనున్నారు. పంచాయతీ కార్మికుల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 17న హైదరాబాద్‌లో నిర్వహించనున్న “చలో హైదరాబాద్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ నేతలు పిలుపునిచ్చారు. జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించాలని నిర్ణయించారు. అలాగే 2025 సంవత్సరానికి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసి రాష్ట్ర కేంద్రానికి పంపించాలని సూచించారు. సభ్యత్వ రుసుముగా రూ.100తో పాటు రూ.50 రాష్ట్ర కేంద్రానికి చెల్లించాలని తెలిపారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

గరిడేపల్లి మార్చి 8 విజన్ ఆంధ్ర : ఆలయాలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను గరిడేపల్లి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి చోరీకి గురైన ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహాన్ని, ఒక ఆంప్లిఫైయర్ మరియు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఘటన వివరాలు:

పోలీసుల కథనం ప్రకారం.. శనివారం ఉదయం గరిడేపల్లి ఎస్.ఐ తన సిబ్బందితో కలిసి గరిడేపల్లి గ్రామంలో గస్తీ నిర్వహిస్తుండగా, మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని ఆపి తనిఖీ చేయగా, సంచిలో పంచలోహ విగ్రహం లభ్యమైంది.

నిందితుల నేరచరిత్ర:

- నిందితులు: మట్టంపల్లి మండలానికి చెందిన బాణోతు సైదు (27), భూక్యా నర్సింహా (22).
- ఒప్పుకోలు: ఈ నెల 5వ తేదీన హనుమంతులగూడెంలోని ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహాన్ని, అలాగే కల్మల్ చెరువులోని అయ్యప్ప గుడిలో ఆంప్లిఫైయర్‌ను దొంగలించినట్లు నిందితులు



అంగీకరించారు. వీటిని విక్రయించేందుకు మిర్యాలగూడ వెళ్తుండగా పట్టుబడ్డారు.

పాత కేసులు: నిందితుల్లో ఒకరైన బాణోతు సైదుపై గతంలో హుజూర్ నగర్, మట్టంపల్లి, చింతలపాలెం, కూసుమంచి తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 17 కేసులు నమోదై ఉన్నాయి. ప్రస్తుతం నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు హుజూర్ నగర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ చలమందరాజు తెలిపారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో రైతుల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించండి

తొర్రూరు మార్చ్ ,07(విజన్ ఆంధ్ర) హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను వారి కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కలిసి పాలకుర్తి నియోజకవర్గంలోని పలు వ్యవసాయ సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో ఉన్న వ్యవసాయ మార్కెట్‌ల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కోరారు.రైతులు తమ పంటలను విక్రయించేందుకు సరైన వసతులు కల్పించేందుకు మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందనివారువివరించారు.ముఖ్యంగా రైతులకు తగిన నిల్వ గోదాములు, తాగునీటి సదుపాయం, షెడ్లు, రహదారులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు నిధులు అవసరమని కేటాయించాలని మంత్రి నీ కోరారు.ఎమ్మెల్యే వినతిపై మంత్రి తుమ్మలనాగేశ్వరరావు సానుకూలంగా స్పందించి, పాలకుర్తి నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్‌ల అభివృద్ధికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను తక్షణమే ఆదేశించారు. రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనిమంత్రిఎమ్మెల్యేకుతెలిపారు..పాలకుర్తి నియోజకవర్గ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువెళ్తూ రైతులకుఅవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# పామెన గేటు వద్ద రోడ్డు ప్రమాదం..

### - యువకుడు మృతి.. స్నేహితుడికి తీవ్ర గాయాలు

చేవెళ్ల,మార్చి 07 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన గేటు సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, అతని స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలం ఎత్ బార్‌పల్లి గ్రామానికి చెందిన వినీల్ (19), చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన అభిలాష్ (17) ఇద్దరూ స్నేహితులు. వీరు నాగరగూడ నుంచి చేవెళ్ల వైపు బైక్‌పై వస్తుండగా పామెన గ్రామం వైపు వెళ్లే మార్గంలో ప్రమాదం జరిగింది. ఈ సమయంలో చేవెళ్ల నుంచి పామెన వైపు వెళ్లేందుకు యూటర్న్ తీసుకుంటున్న ఇక్కారెడ్డిగూడ గ్రామానికి చెందిన రాఘవేందర్ రెడ్డి (45) కారును అతివేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు కిందపడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే వారిని దవాఖానకు తరలించగా వినీల్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన అభిలాష్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ప్రమాదంలో కారు బోల్తా పడటంతో కారులో ఉన్న రాఘవేందర్ రెడ్డికి కూడా గాయాలయ్యాయి. మృతి చెందిన వినీల్ ఇంటర్ పూర్తి చేసి హైదరాబాద్‌లో మెకానిక్‌గా పని చేస్తున్నట్లు తెలిసింది. గాయపడిన అభిలాష్ చేవెళ్లలోని వివేకానంద స్కూల్‌లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బేగరి శిరీష తెలిపారు.

# సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన...

బోధన్, మార్చి07 (విజన్ ఆంధ్ర): బోధన్ డివిజన్ సాలూర మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీపీఎస్ రుద్రూర్ గాంధీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. స్కూల్ ట్విన్నింగ్ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల, పట్టణ ప్రాంత పాఠశాలల మధ్య భాగస్వామ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య బోధన, యోగ, ఆటలు మొదలగు విషయాలలో భాగస్వామ్యాన్ని పెంచటానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఐఎఫ్పీ ప్యానల్ ద్వారా మోటివేషన్ సెషన్ నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల కిచెన్ గార్డెన్, క్లాస్ రూమ్స్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ లను సందర్శించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూర విద్యార్థినులచే సాంస్కృతిక ప్రదర్శన, యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ గాంధీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి రత్నకుమారి, ఉపాధ్యాయులు తాటి సునంద, రాధా, గంగాశంకర్, అతార్, శివకుమార్, రోజా, సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పురానే విజయ్ కుమార్, ఉపాధ్యాయులు సుధారాణి, అరుణ్ కుమార్, గంధం సాయిలు,పి.డి సంగీత్రావు, లక్ష్మి, స్వామి, రాజ్ కుమార్, అబ్బయ్య, విజయలక్ష్మి, విఠల్ కాంబ్లే, అంజన, మేడి రవి, అక్షయ్ కుమార్ జాదవ్, వనజ, సాయిలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి




ముధోల్:07మార్చ్:విజన్ ఆంధ్ర. ముధోల్: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఒత్తిడి లేకుండా పరీక్షలో రాయాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డా.సాప పండరి అన్నారు.శనివారం మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా రాయాలన్నారు. కష్టం తో కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులు వస్తాయన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తుకు జీవితం చిత్తు కాకూడదని సూచించారు. పండుగల్లో ప్రకృతితో కూడిన రంగులను వాడాలని, కెమికల్స్ తో కూడిన రంగులతో వాడితే ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారన్నారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు కొండవార్ సంజీవ్, కార్యదర్శి వేద పాఠక్ నిశీకాంత్, ప్రధానాచార్యులు సారథి రాజు, అకడమిక్ ఇంచార్జీ స్వప్న శర్మ తోపాటు ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు



## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘం కౌన్సిలర్‌గా రాట్టెల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం

గజ్వేల్, 16 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘం నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు బిజెపి కౌన్సిలర్‌గా రొట్టెల శ్రీనివాస్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ తనను నమ్మి, భారీ మెజారిటీతో గెలిపించిన 4వ వార్డు ప్రజలకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పనలో 4వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, ప్రజా పక్షాన గళం వినిపిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకోవాలి

### నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్

తొర్రూర్ మార్చ్ 07 (విజన్ ఆంధ్ర) మారుతున్న కాలానికిఅనుగుణంగా రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాన్ని లాభ సాటిగామార్చుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.చీకటాయపాలెం గ్రామంలో ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రైతు శిక్షణ కేంద్రంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా వాడకాన్నీ తక్కువ చేసి, భూమి సారాన్ని కాపాడుకోవాలని, అధిక పెస్టిసైడ్స్ వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మల్లాలని తద్వారా సారవంతమైన భూమిని వచ్చే తరాలకు అందించిన వారమవుతామనిఅన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను యంత్రాలను, డ్రోన్లను రైతులకు 50 శాతం సబ్సిడీతో అందిస్తుందని రైతులు ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలనికోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి రామ నరసయ్య, ఏ ఇ ఓ లు భరత చంద్ర వినయ్ కుమార్ హరిప్రియ మానస, రైతులు పాల్గొన్నారు

## రామరాజు మృతదేహానికి నివాళులర్పించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

బద్వేలు, మార్చి 7 (విజన్ ఆంధ్ర) బద్వేలు పట్టణంలోని రాజు గారి వీధి 34 వార్డు కు చెందిన గడి రామరాజు బావ (పూర్వపు మాజీ సర్పంచ్ గౌనిపురం శివాజీ రాజు బావ) 34 వ వార్డు (రాజుగారివీధి) మాజీ కౌన్సిలర్ అశోక్ కుమార్ రాజు మామ గడి రామరాజు గారు మృతి చెందిన విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి శనివారం ఉదయం వారి స్వగృహం వద్ద పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బద్వేలు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు అశోక్ రాజు, మాజీ మండల అధ్యక్షుడు బీరం జయరాం రెడ్డి , కొంకుల రాంబాబు, అరవ శ్రీనివాసులు రెడ్డి, గౌనిపురం సత్యమూర్తి రాజు, రామకోటి రాజు, అచ్యుతరాజు, శ్రీనివాసరాజు, రవి వర్మ, గోపిరెడ్డి, రాజు గారి వీధికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.



# ఆర్డిటికి ఎఫ్సిఆర్ఎను కొనసాగించాలి –మధు ప్రసాద్



ఉరవకొండ మార్చి 7 (విజన్ ఆంధ్ర): అనంతపురం జిల్లాలోని పేదలకు అనునిత్యం చేయూతనిస్తూ ఆర్థిక విద్య ఆరోగ్య పరంగా అన్ని విధాల సహకారం అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) కు రావలసిన విదేశీ నిధులను వెంటనే పునరుద్ధరించాలని ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు మధు ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మధు ప్రసాద్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం ఆర్డిటి దేశంలోనే అతి కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాను ఎన్నిక చేసుకొని జిల్లాలో ఉన్న బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి పతంలో నడిపించిన ఏకైక సంస్థ ఆర్డిటి అని అన్నారు. అలాంటి మంచి సంస్థను కొనసాగించకుండా నిధులను ఆపేసి పేదలను ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని దీనివల్ల ప్రత్యేకంగా పేదలు అన్యాయం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉరవకొండ లో 9న జరిగే సేవ్ ఆర్ డి టి మహా ధర్నాకు ఎస్సీ ఎస్టీ జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని మధు ప్రసాద్ స్పష్టం చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



## -దేగాం సర్పంచ్ సీరం సుష్మ రెడ్డి

ముధోల్:07 మార్చ్ :విజన్ ఆంధ్ర : మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఎదగాలని దేగాం సర్పంచ్ సీరం సుష్మ రెడ్డి అన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా విజన్ ఆంధ్ర దినపత్రికతో మాట్లాడారు. ముందుగా మండల ప్రజానీకానికి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి వ్యవస్థలో కుటుంబం గానీ వ్యవస్థ గాని ఆర్థికంగా బలపడాలంటే మహిళలు కూడా అన్ని రంగాలలో ముందుకు వస్తేనే సాధ్యపడుతుంది. విద్యార్థి దశ నుంచే పిల్లలు ఇప్పుడు ఫలితాలలో అద్భుతంగా రాణిస్తున్నారు. ఉద్యోగ రంగంలో కూడా మహిళలు అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ రాణిస్తూ కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తున్నారు. ఒకప్పుడు తండ్రి సంపాదించి ఆదాయం మీద మాత్రమే కుటుంబాలు ఆధారపడేవి. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు కుటుంబంలో మహిళలు కూడా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రతి కుటుంబంలో ఇప్పుడు ఆడపిల్లలను కూడా సమానంగా చూసుకుంటున్నారు. మహిళా సాధికారతకు ఇది ఒక నిదర్శనం. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధిని సాధించిన మహిళలలను వారి పరిస్థితులు విజయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు ప్రయాణించాలి.

# సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు

చేవెళ్ల,మార్చి 07 (విజన్ ఆంధ్ర): మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ అత్తెల్లి శశి పాల్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పామెన శివారులో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెహానా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళల సాధికారత, సమాన హక్కులు, విద్య ప్రాధాన్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అత్తెల్లి శశి పాల్ రెడ్డి మాట్లాడుతూ. మహిళలు గతంతో పోలిస్తే నేటి సమాజంలో ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారని తెలిపారు. ప్రిన్సిపాల్ రెహానా మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే మహిళల పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని, మహిళల కృషి, ప్రతిభ సమాజ పురోగతికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తలు, సంఘ సంస్కర్తలు, వైద్యులు, రాజకీయ నాయకుల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల నృత్యాలు, ప్రసంగాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

## పోచారంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



ఇబ్రహీంపట్నం, మార్చి 7 (విజన్ ఆంధ్ర ) : రైస్ మిల్, ప్లై వుడ్ ల నుండి వస్తున్న పొల్యూషన్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రజల కష్టాలను, బాధలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజల వద్దకే పాలనా అందిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వ్యవస్థకు స్వస్తి పలకుతూ ఈ కార్యక్రమం ప్రభుత్వం తీసుకుందని వివరించారు. పోచారం గ్రామంలో ప్రతి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా రైస్ మిల్, ప్లైవుడ్ లనుండి వస్తున్న పొల్యూషన్ సమస్యను పొల్యూషన్ బోర్డు అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పది రోజుల్లో ఆర్టీసీ బస్సు సమస్యలను కూడా తీరుస్తానని హామీ ఇచ్చారు. ఇది ప్రజాప్రభుత్వం ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ప్రజలకు ప్రతీ అధికారి జవాబుదారి తనంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సంక్షేమ పథకం పేద ప్రజలకు అందేల చూడటం అధికారుల బాధ్యతేనన్నారు. గ్రామాలలో అండర్ డ్రైనేజి వ్యవస్తను మెరుగుపరచాలన్నారు. గ్రామాలలో క్రమం తప్పకుండ సానిటైజింగ్ చేయాలన్నారు. అధికారులు అర్హులైన ప్రతీ ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అందించాలన్నారు. ప్రజాప్రతినిదులు, అధికారులు ప్రజల భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతంగా అమలు చేయాలని కోరారు. ప్రజాపాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో బాలశంకర్, ఎంపీఓ ఉషాకిరణ్, గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్, ఉపసర్పంచ్ మైలారం కృష్ణ, వార్డు సభ్యులు గొరిగే కుమార్, రమేష్, వినోద్ కుమార్, పులకంటి రణవీర్ రెడ్డి, వసంత, శిరీష, దీపిక, కవిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుమ్మటి శ్రీశైలం, సుబ్బారు మల్లిక, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, ఆదిభట్ల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్, ఎపీఓ చారి, గ్రామపంచాయతీ కార్యదర్శి లింగం, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయాలు... పట్టించుకోని అధికారులు

- ప్రభుత్వం నిర్ణయించిన ధరకు బదులుగా అధిక ధరలు
- వ్యవసాయ అధికారులను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు
- యూరియా కొరతను ఆసరాగా చేసుకుని వ్యాపారుల లాభార్జన
- ప్రశ్నించిన రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దుకాణదారులు

దౌల్తాబాద్,మార్చి 7(విజన్ ఆంధ్ర) : మండలంలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తుండగా మరోవైపు ఎరువుల వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు యూరియాను విక్రయించాల్సిన వ్యాపారులు అధిక ధరలు వసూలు చేస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శనివారం మండల కేంద్రంలోని జ్యోతి ఫర్టిలైజర్ దుకాణంలో సబ్సిడీ యూరియా అందుబాటులో ఉండగా బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులు బస్తాలు తీసుకునేందుకు వెళ్లారు. అయితే బస్తా ధర రూ.320 అయితేనే అమ్ముతానని దుకాణ యజమాని స్పష్టం చేశాడు. దీంతో రైతులు అభ్యంతరం వ్యక్తం చేసి కొంతసేపు వాగ్వాదానికి దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో దుకాణ యజమాని దుకాణాన్ని మూసివేసి వెళ్లిపోయినట్లు రైతులు తెలిపారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేసినా ఎటువంటి స్పందన లేకపోవడంతో రైతులు చేసేదిలేక రూ.320 ధరకు యూరియా బస్తాలు కొనుగోలు చేసి వెళ్లినట్లు వాపోతున్నారు.

**– డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రంలోనూ.....**

ఇక మండల పరిధిలోని డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రంలో కూడా యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266 కాగా అక్కడ రూ.300 వరకు వసూలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. దీనిపై ప్రశ్నిస్తే ట్రాన్స్పోర్ట్ ఖర్చులు వస్తున్నాయని, లేదంటే మాకు నష్టం వస్తుందని కేంద్ర నిర్వాహకులు సమాధానం చెబుతున్నట్లు తెలిపారు. మరో ఘటనలో మండలంలోని కొనాపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు మూడు బస్తాల యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకున్నాడు. బస్తాలు తీసుకోవడానికి రైతు సేవా కేంద్రానికి వెళ్లగా తన యూరియా ఇప్పటికే కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో చూపించడంతో రైతు నివ్వెరపోయాడు. తాను కొనుగోలు చేయకుండానే యూరియా ఎలా విక్రయమైందని ప్రశ్నించినా స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

యూరియా విక్రయాల్లో జరుగుతున్న ఈ అక్రమాలపై వ్యవసాయ శాఖ అధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి అధిక ధరలకు యూరియా విక్రయాలను అరికట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

బాన్సువాడ మార్చ్ 7 (విజన్ ఆంధ్ర). మద్యం మత్తులో శనివారం పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందినట్లు బాన్సువాడ పోలీసులు తెలిపారు. బాన్సువాడ మండలం మోగులాన్పల్లి గ్రామ నివాసి మెగావత్ రావణ (వయసు సుమారు 40 సంవత్సరాలు), ఎస్టీ (లంబాడా) కులానికి చెందిన కూలీ కార్మికుడు, మద్యం మత్తు లో పురుగుల మందు తాగిన సంఘటన లో మృతి చెందాడు. సుమారు 20 సంవత్సరాల క్రితం సునీత తో వివాహం కాగా వారికి రాహుల్ అనే కుమారుడు ఉన్నాడు. కొన్ని సంవత్సరాల క్రితం భార్య ఇంటి నుండి వెళ్లిపోవడం తో రావణ తన కుమారుడి తో కలిసి నివసిస్తున్నాడు. ఈనెల 5 న రాత్రి సుమారు 11 గంటల సమయం లో మద్యం సేవించి పొలం వద్ద పురుగుల మందు తాగాడు. వెంటనే బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి, తరువాత మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించ గా 6 న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానం లేదని తెలిపారు.

# కల్వకుర్తిలో నేడు 49వ ఉచిత వైద్య శిబిరం

## శ్రీ సత్యసాయి ఆరోగ్య ప్రదాయిని ఆధ్వర్యంలో నిర్వహణ

### ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సేవలు

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 8 మార్చి : కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో ఆదివారం 49వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. శ్రీ సత్యసాయి ఆరోగ్య ప్రదాయిని ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ శిబిరంలో వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన సలహాలు అందించనున్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు. కల్వకుర్తి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందాలని నిర్వాహకులు కోరారు.

# మార్చి 8న హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ సంధ్యా కిరణ్ మై



గద్వాల మార్చి 07 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లాలో ఈనెల 8వ తేదీ నుంచి హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నుంచి 14 సంవత్సరాల బాలికలకు ఈ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు అలంపూర్ క్రాస్ రోడ్ లోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో, అలంపూర్ సిహెచ్ సి లో ప్రారంభిస్తున్నామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 7103 మంది 14 ఏళ్ల బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# శ్రీ కృష్ణవేణి హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

అలంపూర్ మా ర్చి 07 (విజన్ ఆంధ్ర) అలంపూర్ నియోజక వర్గం అయిజ పట్టణంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ నందు శనివారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ ఐ శ్రీనివాసరావు హాజరైనారు. మొదట పాఠశాల హెడ్మాస్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాపించి 15 సంవత్సరాలు అవుతుందని, మొదటి సంవత్సరం 230 మంది విద్యార్థులతో ప్రారంభమైనదని తెలిపారు. మండలంలోనే మా పాఠశాల మంచి ఫలితాలు సాధిస్తూ మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం మంచి ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ర్యాంకులు సాధించి మండలంలోనే మంచి పేరు ప్రఖ్యాతులు సాధించామని తెలిపారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో వున్నదని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని ఎ. ప్రతిభ మాట్లాడుతూ గత సంవత్సరం పద్మ సాధించిన (585/600) మార్కులను ఖచ్చితంగా అధిగమిస్తామని సభా ముఖంగా తెలిపారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠశాలను వీడి ఉన్నత చదువుల కోసం వెళ్లే సమయంలో వారికి వీడ్కోలు పలకడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమం అని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ కష్టపడి చదివితే జీవితంలో సుఖప డుతావని తెలిపారు. కావున ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని కొరకు నిర్విరామంగా కృషి, పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని అంత వరకు విశ్రమించకూడదని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు పాఠశాలలో గడిపిన మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కొంత మంది విద్యార్థులు ప్రసంగాలు చేశారు. పాటలు, నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా విద్యార్థులు తమ గురువులకు, పాఠశాలకు కృతజ్ఞతతలు తెలిపారు.

# 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 7 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం రెండవ రోజులో భాగంగా పురపాలక సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ బైపాస్ రోడ్ లో చెత్తను తొలగించే కార్యక్రమం, నిర్మాణ వ్యర్థాలను తొలగించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ హాజరైనారు. కౌన్సిలర్లు,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు, అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్ లతో కలిసి చెత్తను తొలగించారు. తొలగించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించారు. నిర్మాణ వ్యర్థాలను జెసిబి సహాయంతో తొలగించి దామెరకుంట వద్ద ఏర్పాటుచేసిన సి అండ్ డి కలెక్షన్ పాయింట్ కు తరలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని 99 రోజుల కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలియజేస్తూ అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ బహిరంగంగా చెత్త వేయకూడదని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని,పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను వాడుకోవాలని, నిర్మాణ వ్యర్థాలను బహిరంగంగా పడవేయకుండా పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దామెర కుంటలో వెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్స్ చెన్నబోయిన అనూష, బూరుగు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, భూక్యా సంపత్, కాశ బోయిన సరిత, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, బొల్లి శ్రీనివాస్,వైద్యం కిరణ్ ప్రసాద్ గాదె పాక రవీందర్, వాల సుప్రజ, బత్తుల స్వరూప, గోపగోని శోభన్ బాబు, ప్రజా ప్రతినిధులు,పాఠశాల విద్యార్థులు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

సంస్థాన్ నారాయణపురం, మార్చి 7 విజన్ ఆంధ్ర: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చక్కటి వేషధారణతో పాఠశాలకు విచ్చేసి తోటి విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించినారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని ఉపాధ్యాయ వృత్తితో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులను మంచి దేశ పౌరులుగా తీర్చిదిద్దవచ్చని అన్ని రకాలుగా సమాజానికి అవసరపడే వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఒక్కటేనని కావున విద్యార్థిని విద్యార్థులు అందరూ బాగా చదువుకొని మన గ్రామానికి మన రాష్ట్రానికి మన దేశానికి మంచి పేరు తేవాలని కోరారు....

ఈ కార్యక్రమంలో ఎంపీగా సూరజ్, ఎమ్మెల్యేగా సాయి కృష్ణ ,ఎమ్మార్వో గా చైతన్య ,చైర్మన్ గా అక్షయ ,కలెక్టర్గా అవంతిక ,డిప్యూటీ కలెక్టర్గా శృతిక ,డి ఈ ఓ గా తపస్య ,ఎండిఓ గా సహస్ర డిప్యూటీ డిఈఓ గా శాన్వి, ప్రధానోపాధ్యాయులుగా ఉజ్వల, కృష్ణ కౌశిక్, పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా హేమాశ్రీ ,మోక్ష ,అక్షిత, హరీషామహవిష్, అయాన్ ,దీక్షిత్, మనస్విత్ ,అభిరాం, ప్రణీత్ ,స్రవంతి, ఐశ్వర్య ,హర్షిత, సాత్విక ,శ్రీనిధి ,శ్రీలక్ష్మి, దుర్గాదేవి, వర్షిత్, మహేష్ ,ప్రణయ్ ,లు పాల్గొన్నారు చక్కగా విద్యాబోధన చేసిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బహుమతి ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## హైదరాబాద్ JNTU లో

# "స్టాండ్ విత్ హర్" కార్యక్రమం.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మన బాధ్యత తీరిపోలేదు

దేశానికి రాష్ట్రపతిగా , ప్రధానమంత్రిగా, లోక్ సభ స్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా మహిళలకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ కు తెలంగాణలో ప్రజలు అధికారం ఇచ్చారు మహిళల ప్రాధాన్యతను గుర్తించి, బాధ్యతలను అప్పగించడంలో మా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది

మహిళను మనం శక్తితో పోలుస్తాం అలాంటి మహిళకు రక్షణ కల్పించలేకపోతే ఏ రాష్టానికి గౌరవం కాదు..

ఇంతకు ముందు మహిళల వేధింపులు కొంతవరకే పరిమితమయ్యేవి కానీ సాంకేతిక అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో సోషల్ మీడియాలోనూ మహిళలపై వేధింపులు పెరిగిపోయాయి అందుకే మనల్ని మనం సవరించుకుని బాధ్యతతో మెలగాల్సిన సమయం వచ్చింది సమాజంలో చట్టాలను చేయడం, పోలీసులు పర్యవేక్షించడమే కాదు.. మనమంతా సామాజిక బాధ్యతగా భావిస్తేనే మహిళల రక్షణ సాధ్యమవుతుంది

మన ఇంటి ఆడబిడ్డలకు ఎలాంటి గౌరవం ఇస్తామో.. సమాజంలో ఆడబిడ్డలను అలాగే గౌరవించాలి రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నాం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుతో అందిస్తున్నాం స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించి వారికి శిల్పారామం వద్ద దుకాణ సముదాయాన్ని కేటాయించాం సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించి మహిళలు అదానీ, అంబానీలతో పోటీపడేలా చర్యలు చేపట్టాం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా చర్యలు తీసుకున్నాం మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి మహిళా శక్తి స్ఫూర్తిని చాటాం మహిళా శక్తిపై రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది

దేశంలోనే తెలంగాణను మహిళలకు అంత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దాలని స్టాండ్ విత్ హర్ కార్యక్రమం తీసుకున్నాం మహిళా రక్షణకు ప్రతీ యువకుడు బ్రాండ్ అంబాసిడర్ గా నిలవాలి మహిళలు వంటింటి కుందేళ్లుగా కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష. మహిళల రక్షణ కోసం నిలబడి ప్రశ్నించే తత్వాన్ని అంతా పెంపొందించుకోవాలి సోషల్ మీడియా పెరగడంతో సైబర్ క్రైమ్ పెరిగిపోయింది మీరు, మనం అంతా సమస్య వచ్చినపుడు స్టాండ్ విత్ హర్ అని గట్టిగా నిలబడాలి.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు



ముత్తారం,మార్చి 07(విజన్ ఆంధ్ర) : శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్యాల రాజయ్య గుండెపోటుతో మరణించగా ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాజయ్య చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో పార్టీ నాయకులు ఉన్నారు.

## కల్వకుర్తిలో నేడు గద్దర్ విగ్రహావిష్కరణ

**అమరవీరుల స్థూపం వద్ద ఉదయం 11 గంటలకు కార్యక్రమం**

**పాల్గొనాలని ప్రజలకు విగ్రహ నిర్మాణ కమిటీ పిలుపు**



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 8 మార్చి 2026 కల్వకుర్తి పట్టణంలో ప్రముఖ ప్రజా గాయకుడు, వాగ్గేయకారుడు గద్దర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఉదయం 11 గంటలకు ఈ విగ్రహావిష్కరణ సభ జరుగుతుందని గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రజా ఉద్యమాలకు గొంతుకగా నిలిచిన గద్దర్ సేవలను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రైతులు, కవులు, కళాకారులు, విద్యార్థి మరియు యువజన సంఘాలు, వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, మహిళా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు గద్దర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ప్రజా పాటల ద్వారా పీడిత ప్రజల సమస్యలను ప్రపంచానికి తెలియజేసిన గద్దర్‌కు నివాళులర్పించేందుకు అందరూ హాజరవాలని వారు కోరారు.

## నోడల్ అధికారిగా ఉత్తర్వులు జారీ..

### తహసిల్దార్ ధ్రువ కుమార్

చిలుకూరు ఫిబ్రవరి07:( విజన్ ఆంధ్ర ) ఫోష్ యాక్ట్ 2013 సెక్షన్6(2) మండల నోడల్ అధికారిగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆఫీసు నుండి ఉత్తర్వులు జారీ చేశారని తహసీల్దార్ ధ్రువ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ చట్టం యొక్క ఉద్దేశం మండల పరిధిలో పని జరుగుతున్న ప్రదేశాలలో లేదా కార్యాలయాల్లో ఇంటి పనులు మరియు ఏదైనా పనులు చేస్తున్న మహిళల పట్ల మహిళలపై లైంగిక వేధింపులు, మరియు సమస్యలను పరిష్కరించేందుకు సమస్యల పట్ల మహిళల నుండి ఫిర్యాదులను తీసుకొని అట్టి సమస్యల ను ఏడు రోజులలో పరిష్కరించేందుకు నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు

# డ్రంకన్ డ్రైవ్ చేస్తూ పోలీసులపై దాడి

**కల్వకుర్తిలో ఇద్దరు న్యాయవాదుల అరెస్ట్**

**వాహన తనిఖీల్లో విధులకు ఆటంకం, కేసు నమోదు**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 7 మార్చి 2026 కల్వకుర్తి పట్టణంలో మద్యం మత్తులో కారు నడుపుతూ పోలీసులపై దాడి చేసిన ఇద్దరు న్యాయవాదులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం, ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటల నుండి బ్లూ కోల్ట్ విధుల్లో భాగంగా పోలీసులు పట్టణ పరిసర ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తున్నారు. శనివారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో హైదరాబాద్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, టీఎస్ 11 ఈహెచ్ 3709 నంబర్ గల తెలుపు రంగు కారు వేగంగా వస్తూ పెద్ద శబ్దంతో పాటలు వినిపిస్తూ వెళ్లింది. పోలీసులు ఆ కారును ఆపాలని సూచించగా డ్రైవర్ ఆపకుండా ముందుకు వెళ్లడంతో పోలీసులు వెంటాడి హైదరాబాద్ రోడ్డులోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో కారును నిలిపివేశారు.

కారులో నలుగురు వ్యక్తులు ఉండగా, వారిలో ఇద్దరు మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించారు. డ్రైవర్‌ను బ్రీత్ అనలైజర్ పరీక్షకు సహకరించమని చెప్పగా వారు నిరాకరించి పోలీసులతో వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు.

అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద పరీక్ష నిర్వహించగా డ్రైవర్ పృథ్వీ నుంచి 184 బీఏసీ నమోదైంది.

ఈ సందర్భంగా నిందితులు పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తూ విధులకు ఆటంకం కలిగించి ఎస్సై రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ మరియు కానిస్టేబుల్‌కు గాయాలు కలిగించినట్లు పోలీసులు తెలిపారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులైన పసులూరి వింధ్యాల క్రాంతి పృథ్వీ సమ్రాట్ (31), కందుల అంకమారావు (30)లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు వెల్లడించారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన మండల ఎమార్వో, ఎంఈఓ లు

చిలిపిచేడ్ మార్చి 7 విజన్ ఆంధ్ర : చిలిపిచేడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను శనివారం నాడు మండల ఉన్నతాధికారులు ఎమ్మార్వో ఎంఈఓ లు సందర్శించారు. మార్చి 14 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు గూర్చి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది . మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 134 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు.

పరీక్షా కేంద్రంలో సౌకర్యాలైన విద్యుత్, తాగునీటి వసతి ,షౌచాలయాలు గూర్చి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో చర్చించారు.

మండల విద్యాధికారి మండల తహసిల్దారు చిలిపిచేడ్ పదో తరగతి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. వారు విద్యార్థులకు తగు సూచనలు చేయడం జరిగింది . మొదటి రోజు పరీక్షకు ఒక గంటల ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలియజేసారు.

విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా ఎలాంటి ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని తెలియజేయడం జరిగింది .

అదేవిధంగా విద్యార్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ గాని స్మార్ట్ వాచ్ లు గాని తీసుకొని పరీక్ష కేంద్రానికి రావద్దు అని తెలిపారు.

ఈ పరీక్షా సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు సమయానికి పరీక్షా కేంద్రానికి తీసుకురావాలని తెలియజేసారు. అదేవిధంగా



విద్యార్థులు ఉదయం పరీక్ష కేంద్రానికి వచ్చే ముందు తేలికపాటి అల్పాహారం తీసుకొని రావాలని, రాత్రి తొందరగా పడుకొని ఉదయం తొందరగా లేచి పరీక్షకు సంసిద్ధులు కావాలని అన్నారు. విద్యార్థులు కచ్చితంగా పరీక్ష వచ్చే ముందు హాల్ టికెట్స్ తీసుకొని పరీక్ష కేంద్రానికి రావాలని తెలియజేయడం జరిగింది హాల్ టికెట్స్ లేనిచో పరీక్షా కేంద్రంలోకి అనుమతించారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ చౌహాన్ ,చిలిపిచేడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనమూర్తి , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

# సెల్ ఫోన్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల సూచన**

**మహిళా దినోత్సవం సందర్భంగా మహనీయుల సేవలను స్మరణ**



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 7 మార్చి :విద్యార్థులు సెల్ ఫోన్ల వ్యామోహానికి దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ సూచించారు. 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం స్థానిక మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రతి విద్యార్థికి ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు సమగ్ర పాఠశాలలను అందుబాటులోకి తీసుకొస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలుగా మారకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు.

కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా సామాజిక సంస్కర్తలు సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్ వంటి మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు మబ్బు రామరాజు, ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, సర్పంచ్‌లు రమేష్ నాయక్, రవి గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఇంజమూరి కరణ్, బాల్ జంగయ్య, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.






ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

ఆదివారం, మార్చి 8 - 2026




### మహిళలు ..

# ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలి..



- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ - అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో కార్యక్రమం

- మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల అందజేత

2లో

### బీజేపీ బీఆర్ఎస్‌లకు ..

# భారీ షాక్



- 20 వ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ బీజేపీ నేతలు కాంగ్రెస్‌లో చేరిక

-కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కొండా సురేఖ

2లో

### ఇష్టపడి చదివితే ..

# వంద శాతం ఉత్తీర్ణత ..

కలెక్టర్ సత్యశారద

నందిగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను

తనిఖీ చేసిన కలెక్టర్ సత్యశారద



3లో

# మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలి

**రాష్ట్ర దేవాదాయ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండ సురేఖ**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యం లో కార్యక్రమ నిర్వహణ....**

**జిల్లా మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ మహిళల లబ్ధిదారులకు కుట్టు మిషన్‌ల అందజేత**



**వరంగల్ ,మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):** మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలని రాష్ట్ర దేవాదాయ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండ సురేఖ అభిప్రాయ పడ్డారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) సందర్భం ను పురస్కరించుకొని వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి శివ నగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి కార్యక్రమం లో భాగం గా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి పాల్గొని మైనారిటీ లబ్ధిదారులు 400 మందికి మంత్రి చేతుల మీదుగా కుట్టు మిషన్ లను రంజాన్ పర్వదినం సందర్భం గా బహుమతులను మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని మహిళా అంటే సృష్టి అని, దేశ స్వాతంత్ర్య సంగ్రామం లో మహిళల పోరాట స్ఫూర్తి అనిర్వచనీయం అని

మహిళామణులు ఓర్పు,ఓపిక లాంటి వాటికి ప్రత్యామ్నాయంగా సూచించబడతారని,గతం తో పోల్చితే మహిళలు దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నారని జిల్లాలో మహిళ అధికారులే ముఖ్య భూమిక పోషిస్తూ జిల్లా కలెక్టర్, మేయర్ మున్సిపల్ కమిషనర్ మహిళలుగా ఈ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని,

పుట్టబోయేది అమ్మాయి అని తెలుసుకొని ఆదిలోనే వారిని నియంత్రిస్తున్నారని ఇలాంటి ఘటన పై కఠినచర్యలు చేపట్టాలని, ప్రతి మగాడి విజయం వెనక ఒక స్త్రీ ఉంటుందని పురుషులతో సమానం గా మహిళలకు అవకాశాలు కలిస్తే మహిళ లు ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం అవడమే కాకుండా కుటుంబ వ్యవస్థ సామాజిక వ్యవస్థ పటిష్టంగా తయారవుతుందని, ఎక్కడ స్త్రీ పూజింప బడుతుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, కుట్టు మిషన్‌ల ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

నగర మేయర్ గుండు మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం గివ్ టు గేవ్ అనే థీమ్ తో నిర్వహించడం జరుగుతుందని, మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు మంత్రిగారి చేతుల మీదుగా పంపిణీ చేయడం హర్షణీయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని మహిళలు అభివృద్ధి చెంది సామాజికంగా ముందుకు సాగితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గ్రహించి మహాలక్ష్మి పథకం, మహిళా క్యాంటీన్ల ఏర్పాటు, పెట్రోల్ బంకులు,ఇందిరమ్మ ఇళ్లు రూ.500 గ్యాస్ సిలెండర్ ల అందజేత, మహిళా సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు ఆర్ టి సి బస్సుల నిర్వహణ వంటి ఎన్నో అభివృద్ధి పథకాలను మహిళలకు అందిస్తున్నారని మేయర్ అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు క్షమా గుణానికి నిదర్శనం అని, మహిళలు స్వయం మహిళా సంఘాల ద్వారా పొదుపులు నిర్వహిస్తూ కుటుంబ ఆర్థిక భారాన్ని నిర్వహిస్తున్నారని, మహిళలు శారీరకం గా మానసికం గా ఆర్థికం గా బలం గా మారాలని మహిళలు నిర్వహించి చిన్న పొదుపులే సమయానుకూలం గా పెద్ద సమస్యలను తీర్చుటకు ఉపయోగపడి కుటుంబంలో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయన్నారు.

అనంతరం 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా స్థానిక 35 వ డివిజన్ శివ నగర్ రైల్వే ఫ్లాట్ ఫాం బయటి వైపున మంత్రి మేయర్ కలెక్టర్ అధికారులు చీపుర్లు చేతబట్టి శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి అక్కడ పేరుకు పోయి ఉన్న సిల్ట్ ను తొలగించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పల్లం పద్మ ముష్కమల్ల అరుణ గుండు చందన పోశాల పద్మ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ జిల్లా మైనారిటీ అధికారి రమేష్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.









# ఇష్టపడి చదివితే వంద శాతం ఉత్తీర్ణత

**కలెక్టర్ సత్యశారద నందిగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**





**వరంగల్/నల్లబెల్లి,మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):** కలెక్టర్ డాక్టర్ సత్యశారద శనివారం నల్లబెల్లి మండలంలోని నందిగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారి చదువుపై ఆరా తీశారు. విద్యార్థులు ఇష్టపడి చదివి రాబోయే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.అలాగే విద్యార్థులకు బోధిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం పట్ల ఉపాధ్యాయులు, అధికారులు శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని సూచించారు.అధ్యాపకులు విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టి వారికి నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీఓ ఉమారాణి, ప్రధానోపాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణం పై తహసీల్దార్ పంజా..

**సమాచారం అందిన వెంటనే చర్యలు !?**

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు**

**పర్వతగిరి, మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూమిని లక్షల్లో అమ్ముకున్న వ్యవహారం బయటపడడంతో సంచలనంగా మారింది. గ్రామంలోని సర్వే నెంబర్ 489లో ఉన్న ప్రభుత్వ భూమిని అన్నారం గ్రామానికి చెందిన పోస్టుమాస్టర్ మోటుపతుల సారంగపాణి మరియు ఆడెపు యమేశ్వర్ అనే ఇద్దరు వ్యక్తులు వరుసగా రూ.4లక్షలు, రూ.3 లక్షల రూపాయలకు విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు అక్కడ రేకుల షెడ్డు వేసి నిర్మాణాలు ప్రారంభించడంతో విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి చేరింది. వెంటనే స్పందించిన పర్వతగిరి తహశీల్దార్ వెంకటస్వామి అన్నారం గ్రామాన్ని సందర్శించి స్థలాన్ని పరిశీలించారు. పరిశీలనలో సర్వే నెంబర్ 489లోని భూమి పూర్తిగా ప్రభుత్వ భూమి అని తేలడంతో అధికారులు కఠినంగా స్పందించారు. ప్రభుత్వ



భూమిని అక్రమంగా విక్రయించడం, కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేస్తూ, అక్కడ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కేసులు నమోదు చేసి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఇకపై ఇలాంటి దుస్సాహసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఎవరైనా ప్రభుత్వ భూముల్లో కట్టడాలు కడితే కూల్చివేస్తామని తహశీల్దార్ హెచ్చరించారు.

వెంటనే స్పందించి అక్రమ కట్ట డాన్ని కూల్చివేసిన స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామిని అన్నా రం గ్రామస్తులు మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొయినుద్దీన్ మరియు రెవెన్యూ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు



**వర్ధన్నపేట, మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు శనివారం నల్లబెల్లి అపూర్వ గార్డెన్స్ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా ఒక9 స్టాఫ్ రిపోర్టర్ పెద్దిష్ గారి కోడలు మౌనిక - జయతేజ ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.ఎమ్మెల్యే వెంట నల్లబెల్లి గ్రామ కాంటెస్ట్ సర్పంచ్ బిర్రు మౌనిక - రాజు తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





**డిఈఓ అల్తాఫ్, యంఈఓ పవన్, ప్రిన్సిపల్ గాయత్రి, ఇంచార్జి మహేష్ బాధ్యతలను నిర్వహించిన విద్యార్థులు**

**పర్వతగిరి, మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ అల్తాఫ్, యం ఈ ఓ పవన్, ప్రిన్సిపల్ గాయత్రి, ఇంచార్జి మహేష్ వారి బాధ్యతలను చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యత తెలుసు కోవడానికి స్వయం పరిపాలన నిర్వహించామని,పాల్గొన్న వారికి డిక్షనరీ అందజేయడం జరిగిందన్నారు.

ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ బృందంవిద్యార్థుల పాల్గొన్నారు.

## వరంగల్ అండర్ డ్రైనేజ్ పనులకు 5257.20 కోట్లు మంజూరు ..!

**- కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ సర్కార్**

**వరంగల్, మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):** గ్రేటర్ వరంగల్ నగరంలో సమగ్ర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి మొత్తం 5257.20 కోట్ల వ్యయంతో పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ నగరంలో ఆధునిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యం తో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఫేజ్-1 కింద ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పథకం చేపట్టనున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జారీ చేసిన జీవో ఆర్.టి నెంబర్ 322 ప్రకారం ఈ పనులకు 5257.20 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు శనివారం జారీ అ య్యాయి. ఈ నిధులు వెచ్చించి వరంగల్ నగరంలో డ్రైనేజ్ అభివృద్ధి పనులు పూర్తి చేస్తే నగర రూపు రేఖలు మారిపోయే అవకాశం ఉందని అధికారులు చెపుతున్నారు .

## పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి...

### -లేదంటే బిజెపి కార్యాలయాలను ముట్టడిస్తాం...

### -కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాజనాల శ్రీహరి



**వరంగల్ టౌన్ మార్చ్ 6 విజన్ ఆంధ్ర :** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై పెంచిన ధరలపై రాజనాల శ్రీహరి మాట్లాడుతు 2014 లో 420 రూపాయలు ఇంటి సిలిండర్ అంటే డమాస్టిక్ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం వచ్చినాక 920 రూపాయలు ఇప్పుడు మళ్లీ అదనంగా 60 రూపాయలు పెంచితే రూపాలలో పెంచుతున్నారు తగ్గిస్తే పైసల్లో తగ్గిస్తున్నారు అని రాజనాల శ్రీహరి అన్నారు. ఒకపక్క చిరు వ్యాపారులకు పేద ప్రజలకు వ్యాపారశీ లేక అప్పులపై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ప్రజలు ఉన్నారు ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ ధర పెంచడం పై ప్రజలకు ఆగ్రహం గురి అయ్యారు.అయిన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ రాజనాల శ్రీహరి తక్షణమే పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని అన్నారు లేని పక్షంలో బిజెపి పార్టీ కార్యాలయాలను ముట్టడిస్తామని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు.

### రంజాన్ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**వరంగల్ ,మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):** హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో కాజీపేటలో రంజాన్ పవిత్ర మాసం నడుస్తున్న సందర్భంగా రంజాన్ పండుగ రోజు దాదాపు 30 గ్రామాల ప్రజలు కాజీపేట ఈద్గా విచ్చేసి నమాజ్ చదువుతారు గౌరవ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు గత నాలుగు సంవత్సరాల నుండి కాజీపేట ఈద్గా వద్ద రంజాన్ పండుగనాడు టెంట్లు పాండాలు ఏసీ కూలర్లు మైక్ సెట్ మంచినీటి సౌకర్యం మరియు శానిటరీ సిబ్బంది ద్వారా ముస్తాబ్ చేయాలని ఒక వినతి పత్రం నాయిని రాజేందర్ రెడ్డి గారి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ రజాలితో పాటు సయ్యద్ ఆసిఫ్ 62వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నీల అస్మ టైసిన్ పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలలకు రాగి జావా ప్రగతి నమోదు రిజిస్టర్ లు పంపిణీ

### మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి

**పర్వతగిరి,మార్చి 7 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రాగి జావా, బెల్లం మరియు ప్రగతి నమోదు రిజిస్టర్లు పంపిణీ చేయడం జరిగిందని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి తెలిపారు. పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో పంపిణీ చేయబడ్డ ఈ కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా పాఠశాలలకు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యంగా అందించుటకు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడంతోపాటు అదనంగా రాగి జావా అందిస్తున్నట్లుగా తెలిపారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల యొక్క సమగ్ర ప్రగతిని నమోదు చేయడానికి "సమగ్ర ప్రగతి పత్రాలను" పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వీటి ద్వారా అన్ని అంశాలలో విద్యార్థుల యొక్క ప్రగతిని ఉపాధ్యాయులు నమోదు చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని, తల్లిదండ్రులు నాణ్యమైన అన్ని వసతులతో కూడిన ఉచిత విద్య అందించబడుతున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ పంపిణీ కార్యక్రమం లో ఎమ్మార్సీ సిబ్బంది గారె జయరాజ్, బాసాని లోకేష్, ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు, మహంకాళి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు...

**పర్వతగిరి, మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రానికి చెందిన ముదురుకోల నాగరాజు ను ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా పర్వతగిరి మండల అధ్యక్షులు గా గరుగు రాజు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ ఉద్యమకారుల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.త్వరలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో పాల్గొన్న ఉద్యమకారుల సంక్షేమం,



ఆత్మగౌరవం కోసం త్వరలో అసెంబ్లీ లో గొప్ప నిర్ణయం తీసుకోనున్నారని పర్వతగిరి మండలానికి వర్ధన్నపేట నియోజకవర్గానికి పెద్దపీట వేస్తారని దానికోసం స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అహర్నిశలు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పిన్నింటి సునీల్ రావు,నరెడ్ల సంతోష్, ఉద్యమకారులు నాగుల రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రావూరు హనుమాన్ గుడి, ముత్యాలమ్మ తల్లి గుడికి 2 ఎల్ ఈ బల్బులు విరాళం

### దొమ్మటి. లక్ష్మీనారాయణ దొమ్మటి రంజిత్

**పర్వతగిరి, మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలం రావూరు గ్రామపంచాయతీ హనుమాన్ గుడికి, ముత్యాలమ్మ తల్లి గుడికి 2 ఎల్ ఈ డి బల్బులు విరాళం శనివారం రోజు ఇవ్వటం జరిగిందని దొమ్మటి. లక్ష్మీనారాయణ, కుమారుడు దొమ్మటి. రంజిత్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని చాలువతో సత్కరించడం జరిగింది గ్రామానికి విరాళం ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని తెలుగువారి సంవత్సర ఉగాది క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగిందని గ్రామ ఉపసర్పంచ్ కొమ్ము రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోత్ భద్రమ్మ -వీరన్న మరియు గ్రామ ఉపసర్పంచ్ కొమ్ము రమేష్ మరియు గ్రామ కార్యదర్శి గట్టికొప్పుల రాజు, గ్రామ మాజీ సర్పంచ్ నోముల రమేష్,, మాజీ ఉపసర్పంచ్ గుగులోతు అమిలాల్ ,మాజీ 4 వార్డ్ గొలుసుల



నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆబర్ల రవి, గ్రామ కరోబార్ నోముల ఐలయ్య, గొలుసుల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌కు భారీ షాక్

**20వ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ ,మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):**వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు భారీ షాక్ తగిలింది. గ్రేటర్ వరంగల్ 20వ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలలో సుదీర్ఘకాలంగా కొనసాగిన పలువురు నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి కొండా సురేఖ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ కాపాడుకునే బాధ్యత తనదేనని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో కొత్త, పాత అనే భేదం లేకుండా అందరూ ఐక్యంగా పనిచేసి వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.













# నల్లబెల్లిలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

**ప్రత్యేక వైద్య శిబిరం**

**నల్లబెల్లి మార్చి 7 ( విజన్ ఆంధ్ర ):**వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని రైతువేదికలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఇందులో ప్రధానంగా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్య నిపుణులచే నిర్వహించే మెడికల్ క్యాంపును ప్రారంభించారు.ప్రజలు అనారోగ్య సమస్యలు రాకుండా ఉండడానికి ప్రధానంగా వారి జీవన శైలి లో మార్పులు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న పౌష్టిక ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. పూర్వకాలంలో మన పెద్దలు ఎక్కువ శ్రమపడి సీజనల్ గా లభించే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకునేవారని వారిని అనుసరించి మనమూ క్రమ పద్ధతిలో జీవించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి నివేదిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహనతో పాటు నాలుగు దశలుగా మాతా శిశు, కిశోర, వృద్ధుల సేవలు మధుమేహం అధిక రక్తపోటు క్యాన్సర్ పరీక్షలు, టీబీ పరీక్షలు, డెంగ్యూ మలేరియా తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించి స్పెషలిస్ట్ డాక్టర్లచే పరీక్షలు చికిత్సలు అందిస్తామని తెలిపారు. అలాగే మార్చి ఎనిమిదో తేదీన 14 సంవత్సరాల పైబడి 15 సంవత్సరాల బాలికలకు గర్భస్థ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా హెచ్ పి వి వ్యాక్సిన్ను ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట, సికేఎం హాస్పిటల్ వరంగల్, ఎంజీఎం వరంగల్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట లలో ప్రారంభిస్తామని దానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి బిడ్డలకు వ్యాక్సినేషన్ వేయించాలని కోరారు. అనంతరము ఈ కార్యక్రమమును ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచు కోవాలని తెలిపినారు.స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలను క్రమంగా స్వీకరించి ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవో ఉమారాణి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ కృష్ణ, జి జి హెచ్ నర్సంపేట డాక్టర్ కిషన్, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇఫ్తీకర్ అహ్మద్, డాక్టర్ విజయకుమార్, స్పెషలిస్ట్ వైద్యులు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.



